

ఉరుమే ... మెరుపై చిత్రించగా ...

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

నల్గొండ క్లాక్ టవర్ సెంటర్‌లో ఉరుములతో కూడిన వర్షం వస్తుండగా అకస్మాత్తుగా గడియారం టవర్ ను తాకినట్టుగా కనిపించింది. ఆ దృశ్యం కెమెరాలో బంధించబడింది.

ఫొటోగ్రాఫర్ కారింగు వెంకటేష్ గౌడ్

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

నల్లగొండ


బుధవారం | ఆగస్టు 07, 2024 | www.navatelangana.com

రైతులకు పంట రుణాలు పంపిణీ

నవతెలంగాణ- మిర్యాలగూడ రూరల్



మిర్యాలగూడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో మంగళవారం డీసీసీబీ డైరెక్టర్ బంటు శ్రీనివాస్ రైతుల రుణమాఫీ బాపతు రుణాలను, దీర్ఘకాలిక రుణాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఏసీఎస్ పరిధిలో మొత్తం 652 మంది రైతులకు రుణమాఫీకి కావాల్సి ఉండగా ప్రస్తుతం 406 మందికి అయ్యిదని, ఇంకా 246 మందికి రుణాలు మాఫీ కావాల్సి ఉందన్నారు. కొత్తగా పంట రుణాలు ఇవ్వడానికి రూ.35లక్షలు సిద్ధంగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఎన్‌డీసీసీబీ బ్రాంచ్ మేనేజర్ అలివేలు, సూపర్‌వైజర్ కరుణాకర్, సంఘం సెక్రెటరీ పల్నాటి జానకిరెడ్డి, వల్లాల శ్రీనివాస్, గుగులోతు నాగరాజు, సిబ్బంది, రైతులు ఉన్నారు.





- భారీ సంఖ్యలో పర్యాటకుల సందడి
- 22 గేట్లు ఎత్తి 3,08,770 క్యూసెక్కుల నీటి విడుదల
- పర్యాటకుల తాకిడితో ట్రాఫిక్ కు తీవ్రఅంతరాయం

22గేట్ల ద్వారా.. కృష్ణమ్మ పరవళ్లు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జున సాగర్ కు కృష్ణమ్మ పోటెత్తుతోంది. ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో నాగార్జున సాగర్ నిండు కుండలా మారింది. దీంతో అధికారులు 22 క్రస్ట్ గేట్లను 10అడుగుల మేర ఎత్తి 3,08,770 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.శ్రీశైలం జలాశయం నుండి 3,55,0710క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగుతుంది. దీంతో నాగార్జున సాగర్ ప్రాజెక్టు జలకళ సంతరించుకుంది.

నాగార్జునసాగర్ సమాచారం

పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా ప్రస్తుతం 585.20 అడుగులవద్ద నీరు నిల్వవుంది.డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 298.0121 టీఎంసీల నీరు నిల్వ ఉంది.జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 28,420 క్యూసెక్కుల నీటిని,కుడి కాలువ ద్వారా 8067 క్యూసెక్కుల నీటిని,ఎడమ కాల్వద్వారా 8022 క్యూసెక్కుల నీటిని, ఎస్-ఎల్‌బీసీ ద్వారా 1800 క్యూసెక్కుల నీటిని,లోలెవల్ కెనాల్ ద్వారా నీటి విడుదల లేదు.రిజర్వాయర్ నుండి మొత్తం 3,55,079 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

సాగర్ కు పర్యాటకుల తాకిడి..

పరవళ్ల తొక్కుతున్న జలాశయం అందాలను చూసేందుకు రెండో రోజు భారీగా పర్యాటకులు తరలి వస్తున్నారు. దీంతో సాగర్ ప్రాజెక్టు పరిసర ప్రాంతాలన్నీ పర్యాటకులతో కిటకిట లాడింది. సాగర్ వద్ద కృష్ణమ్మ పరవళ్లు చూసి పర్యాటకులు తమ సెల్ ఫోన్లలో సెల్ఫీ లు దిగుతూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. సాగర్‌లో ఉన్న పర్యాట క ప్రాంతాలైన అనుపు, బుద్ధ వనం, కొత్త వంతెన, పాత వంతెన తదితర ప్రాంతాల్లో పర్యాటకుల సందడి నెలకొంది. హిల్‌కాలనీ విజయవిహార్ అతిథి గృ హం వెనక ఉన్న నూతన లాంచీ స్టేషన్ నుంచి జలాశయం మధ్యలో ఉన్న నాగార్జునకొండకు నాలుగు లాంచీ ట్రిప్పులను పర్యాటక శాఖ నడుపుతోంది.

ట్రాఫిక్ కు తీవ్రతరాయం

నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ 22 గేట్లు ఎత్తడంతో డ్యామ్ చూసేందుకు పర్యాటకులు భారీ సంఖ్యలో వస్తున్నారు. దీంతో భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడింది. నీటి ప్రవాహాన్ని చూసేందుకు జనం వాహనాలు ఆపేస్తుండటంతో నాగార్జునసాగర్ పైలాన్ పెట్రోల్ బాంక్ నుండి నూతన వంతెన వరకు రోడ్డుపై ట్రాఫిక్ జాం అయ్యింది. దీంతో 2 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి.పెట్రోల్ బాంక్ నుండి నూతన వంతెన వరకు వాహనాలు భారీగా రావడంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.నూతన వంతెన వద్ద కిలో మీటర్ మేర ట్రాఫిక్ మరింతగా పెరిగింది. మెయిన్ రోడ్డు పక్కనే వాహనాలు నిలిపడంతో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలుగుతుంది.నాగార్జునసాగర్ పోలీసులు ఎప్పటికప్పుడు ట్రాఫిక్ క్లియర్ చేస్తున్నారు.

ప్రభుత్వాస్పత్రుల్లో సేవలను వినియోగించుకోవాలి

- కలెక్టర్ నారాయణ రెడ్డి

నవతెలంగాణ -నల్గొండకలెక్టరేట్



ప్రభుత్వాస్పత్రుల్లో ఇప్పుడు అన్ని సౌకర్యాలు, మందులు ఉన్నాయని, అవసరమైతేనే సిజేరియన్ ఆపరేషన్లు చేస్తున్నారని, డబ్బులు ఖర్చు చేయాల్సిన అవసరం లేదని వైద్యసేవాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు.స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం నల్గొండ మండలం గుట్టు కింది అన్నారం గ్రామాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామాన్ని మొత్తం తిరిగి పరిశీలించారు. పాఠశాల పక్కన పెంటకుప్ప ఉండడాన్ని గమనించి సంబంధిత వ్యక్తిని అప్పటికప్పుడే పిలిపించి వారం రోజుల్లో పెంట కుప్పను తీసివేయాలని ఆదేశించారు. గ్రామం మధ్యలో మురుగు నీరు రోడ్డుపైన ప్రవహిస్తుండడాన్ని గమనించిన ఆయన తక్షణమే సోక్ పిట్ల నిర్మాణాన్ని చేపట్టాలని పంచాయతీ కార్యదర్శి సాయి చరణ్ కుమార్, ఏపీఓ స్ఫూర్తి ని ఆదేశించారు. రోడ్లపై మొరం లేదా మట్టి వేయించి నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. గ్రామ ఇన్‌చార్జి అధికారి, మిషన్ భగీరథ అసిస్టెంట్ ఇంజనీర్ షఫీ ఉద్దీన్ ను ఆదేశించారు. గ్రామంలోని కొన్ని ఇళ్లకు మిషన్ భగీరథ తాగునీరు రావడంలేదని ప్రజలు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, గ్రామం మొత్తాన్ని తిరిగి తాగునీటిని తనిఖీచేయాలని, తాగునీరు రాని ఇళ్లకు తాగునీరు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ అసిస్టెంట్ ఇంజనీర్ ను ఆదేశించారు. ప్రాథమిక పాఠశాలను అంగన్వాడీ కేంద్రానికి కూడా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఓ మహిళ తనకు కొత్తగా పెన్షన్ రాలేదని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా ఆగస్టు 15 తర్వాత కొత్త పెన్షన్లు వస్తాయని తెలిపారు. గ్రామానికి బస్సు లేనందున విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలుపగా 3 రోజుల్లో బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఉపాధి హామీ కింద పనిచేసిన కూలీలకు 3 నెలలుగా కూలి రాలేదని చెప్పగా, వారికి కూలి డబ్బులు చెల్లించే విధంగా చూడాలని ఆదేశించారు.

అర్బన్ పార్క్ తనిఖీ

కలెక్టర్ గొల్లగూడ -2 రిజర్వ్ ఫారెస్ట్ లో ఏర్పాటు చేసిన అర్బన్ పార్కును తనిఖీ చేసి అక్కడ మొక్కల పెంపకాన్ని ,పార్కును పరిశీలించారు. పట్టణ పార్కును మరింతగా తీర్చిదిద్దేందుకుగాను ప్రత్యేకించి గడ్డి తీయడం, బెంచిలు ఏర్పాటు చేయడం, బోర్డ్ ఏర్పాటు, ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేయాలని అటవీ శాఖ డిప్యూటీ రేంజ్ అధికారి వి.సుధాకర్ రెడ్డిని ఆదేశించారు. ఇందుకు అవసరమైతే నిధులు మంజూరు చేస్తామని చెప్పారు. ఆయన వెంట నల్గొండ ఆర్డీ ఓ రవి,తదితరులు ఉన్నారు.

డిండి ఎత్తిపోతల పథకంపై 9న సదస్సు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ- చిట్యాల



డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్‌ను ఆమోదించి,తగిన నిధులు కేటాయించాలని కోరుతూ ఈ నెల 9వ తేదీ న నల్లగొండలో నిర్వహించనున్న సదస్సును జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు బొంతల చంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు.చిట్యాల లో మంగళవారం నాడు జరిగిన ఆ పార్టీ మండల జనరల్ బాడీ సమావేశానికి వారు మాట్లాడారు. జీవోఎంఎస్ నెం 107 ద్వారా పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్టులో అంతర్భాగంగా ఉన్న డిండి ఎత్తిపోతల పథకంతో దేవరకొండ, మునుగోడు, నకిరేకల్ నియోజకవర్గాల్లోని వివిధ గ్రామాల్లో సాగు నీటి వసతి సౌకర్యాలు ఉన్నాయని అన్నారు.అదే విధంగా చిట్యాల మండల పరిధిలోని బొంగోనిచెర్వు, చిన్న కాపర్తి,నేరడ, ఉరుమడ్ల, పేరేపల్లి, పిట్టంపల్లి, పెద్ద కాపర్తి, వెంకటాపురం గ్రామాలలో నీటి పారుదల సౌకర్యం ఉంటుందని చెప్పారు.పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ సాగునీటి ప్రాజెక్టుల సాధన కోసం జరిపే ఈ సదస్సుకు చిట్యాల మండలం నుండి అధిక సంఖ్యలో రైతులు, మహిళలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.కత్తుల లింగస్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం, జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, జిట్ట సరోజ,మల్లం మహేష్, రూరల్ మండల కార్యదర్శి అరూరి శ్రీను, మాజీ జడ్ పి టి సి మెంబర్ పామనుగుళ్ళ అచ్చాలు,మండల నాయకులు మెట్టు నర్సింహా, ఐతరాజు నర్సింహా, లడే రాములు, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, నెలికంటి నర్సింహా, నకిరేకంటి రాములు, మాదగోని వెంకన్న,పంది నరేష్, ఐతరాజు యాదయ్య శంభయ్య, దేశబోయిన నర్సింహా, లింగస్వామి పాల్గొన్నారు.

రైతులు నష్టపోకుండా పోడు భూములను కాపాడండి

- ఎమ్మెల్యే బాలు నాయక్

నవతెలంగాణ- దేవరకొండ



రైతుల ప్రయోజనాలు, వారి జీవనోపాధిపై ప్రభావం పడకుండా పోడు భూములను కాపాడాలని ఎమ్మెల్యే నేనా వత్ బాలు నాయక్ అటవీశాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఫారెస్ట్ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. పోడు భూములు సాగు చేస్తున్న రైతులకు ఎలాంటి అసౌకర్యం కలిగించవద్దని,ఎలాంటి క్రమ శిక్షణా చర్యలు తీసుకోవద్దని అధికారులకు సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా కొత్త పోడు భూములను ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్న వారిని వదిలిపెట్టేది లేదన్నారు.అనర్హులకు పోడు భూముల కేటాయింపులో అవకతవకలు జరిగినట్లు తన దృష్టికి వచ్చాయని, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన పోడు భూముల కేటాయింపులపై నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. పోడు భూములను సాగు చేస్తున్న రైతులు పట్టాలు పంపిణీ చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి రాజశేఖర్, నాగార్జునసాగర్ ఎఫ్ డి ఓ ఎస్ .సంగీత ,నల్లగొండ ఎఫ్ డి ఓ నాగభూషణం, రేంజర్ ఆఫీసర్లు భాస్కర్ ,శ్రీదేవి ,రాఘవేంద్రరావు ,వీరేంద్రబాబు, అటవీ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

గద్దర్ కుటుంబంపై కాంగ్రెస్ ప్రభుత్వం వివక్ష

- మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్


నవతెలంగాణ -నల్లగొండ కలెక్టరేట్



పేద ప్రజల గొంతుకై నిలిచిన గద్దర్ పై...కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఎక్కడ లేని ప్రేమ ఓలకబోసి కూతురుకు ఎమ్మెల్యే సీట్ ఇచ్చిందని, బై ఎలక్షన్‌లో మాత్రం వలస నాయకులను తెచ్చుకుని గద్దర్ కుటుంబం పై కపట నాటక మాడిందని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ తీవ్రంగా విమర్శించారు. గద్దర్ మొదటి వర్ధంతి కార్యక్రమాన్ని నల్లగొండ జిల్లా కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. జెడ్పీచైర్మెన్ బండ నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి తో కలిసి గద్దర్ చిత్రపటానికి కిషోర్ కుమార్ పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసే అరాచకాలను చూసి గద్దర్ ఆత్మ కూడా క్షోభిస్తుందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈరాష్ట్ర పార్టీ కార్యదర్శి నిరంజన్ వలి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, చీర పంకజ్ యాదవ్,మాజీ ఆర్వో మాలే శరణ్యారెడ్డి, జిల్లాగ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రెగట్టే మల్లిఖార్జున రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మాజీ ఎంపీపీ కరీం పాషా, మాజీ జడ్పీటీసీ తండు సైదులు గౌడ్, సీనియర్ నాయకులు సింగం రామ్మోహన్, బక్క పిచ్చయ్య, కాంచనపల్లి రవీందర్ రావు,న్యాయవాది గోకికర్ జవహర్,పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్,సింగం లక్ష్మీ, తిప్పర్తి కనగల్ మండల పార్టీ అధ్యక్షులు పల్ రెడ్డి రవీందర్ రెడ్డి, అయితగోని యాదయ్య, కౌన్సిలర్ మారగోని గణేష్, కో ఆప్షన్ సభ్యులు, జమాల్ ఖాద్రి, కొండూరి సత్యనారాయణ, రంజిత్, గుండ్రెడ్డి యుగంధర్ రెడ్డి ..విద్యార్థి నాయకులు బొమ్మర బోయిన నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

9న సదస్సును జయప్రదం చేయండి

నవ తెలంగాణ - నాంపల్లి



డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్ ను ఆమోదించి పనులు పూర్తి చేయుటకు తగిన నిధులు కేటాయించాలని కోరుతూ ఈనెల తొమ్మిదవ తేదీన నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగే సదస్సును జయప్రదం చేయాలని నాంపల్లి సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చంద్రమౌళి మండల ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం ఈ సదస్సు విజయవంతం కోరుతూ మండలంలోని తిరుమలగిరి, పసునూరు, నామనాయక్ తండా, రేఖ్యతండ, ముష్టిపల్లి, సుంకిశాల, మేళ్లవాయి ,కేతపల్లి ,రేవెల్లి, తుమ్మలపల్లి, గట్ల మల్లేపల్లి, పెద్దాపురం, వివిధ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో అత్యధికంగా వెనుకబడిన ప్రాంతం మునుగోడు, దేవరకొండ ప్రాంతాలకు సాగు, తాగునీరు ఇవ్వడంలో పాలక పార్టీలు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యుడు కొమ్ము లక్ష్మయ్య, ముఖేష్, నరేష్ ,వెంకటయ్య, యాదమ్మ పాల్గొన్నారు.



యువత గంజాయిదూరంగా ఉండాలి

- డీఎస్పీ శివరాం రెడ్డి

నవతెలంగాణ- చండూరు

యువత గంజాయి, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి అని నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక గాంధీజీ విద్యాసంస్థలలో మాదకద్రవ్యాల రహిత జిల్లాయే లక్ష్యంగా రూపొందించిన 'మిషన్ పరివర్తన్' కార్యక్రమంలో భాగంగా హై స్కూల్ విద్యార్థులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేసి మాట్లాడారు. మిషన్ పరివర్తన్ పేరుతో గంజాయి సేవిస్తున్న యువతను గుర్తించి వారికి ప్రత్యేకంగా కౌన్సిలింగ్ నిర్వహించి మార్పు తీసుకువచ్చేందుకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ మాదిరిగా గంజాయి సేవించిన వారిని గుర్తించేందుకు ప్రత్యేకంగా రూపొందించిన కిట్లను అన్ని పోలీస్ స్టేషన్లలో అందుబాటులో ఉంచామని తెలిపారు. గంజాయితోపాటు ఇతర మాదక ద్రవ్యాలు సేవించిన వారిలో శరీరంలో ఆరు నెలల పాటు వాటి అవశేషాలు ఉంటాయని, ఇలా పోలీసులకు దొరికిన వారికి ఒకటి రెండుసార్లు పునర్వవస్థీకరణలో భాగంగా కౌన్సిలింగ్ ఇస్తారని మూడోసారి కూడా దొరికితే ఆరు నెలల పాటు జైలు శిక్ష పడేలా పోలీసులు ప్రణాళిక రూపొందించారన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల చైర్మెన్‌డాక్టర్ కోడి శ్రీనివాసులు, డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణమూర్తి, పులిపాటి రాధిక, కృష్ణయ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకం అందరి బాధ్యత : ఎమ్మెల్యే

నవ తెలంగాణ- కేతపల్లి



మొక్కల పెంపకం సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యత అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మంగళవారం మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్వచ్ఛందనం - పచ్చదనం కార్యక్రమంలో ఆయనపాఠశాల ఆవరణ మొక్కలను నాటారు. అనంతరం.. మండల పరిషత్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ మలి దశ ఉద్యమకారుడు ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధన కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు.కళ్యాణ లక్ష్మి పథకం పేదలకు వరము లాంటిదని అన్నారు. కేతేపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 48 కల్యాణలక్ష్మి చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి నాగేశ్వరరావు , తహసీల్దార్ ఎస్ మధుసూదన్ రెడ్డి ఎంపీడీవో శ్రీనివాసరావు మాజీ ఎంపీపీ పెరుమల శేఖర్ ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంపసాటి శ్రీనివాస్‌యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుత్తా మాధవరెడ్డి, మట్టి సాల్మన్, మందడి వెంకటరామిరెడ్డి బడుగుల నరేందర్ యాదవ్ కే మల్లేష్ కోట పుల్లయ్య., మహేందర్ రెడ్డి,అధికారులు పాల్గొన్నారు.

పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

నవతెలంగాణ -కొండమల్లేపల్లి



పర్యావరణ పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం వస్తుందని కొండమల్లేపల్లి మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డిలు అన్నారు. మంగళవారం స్వచ్ఛదనం, పచ్చదనం రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో మొక్కలు నాటి నీళ్ళు పోసి చెత్త చెదారని తొలగించి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మండలంలోని ప్రతి గ్రామంలో అధికారులు , మాజీ ప్రజా పతినిధులు ప్రజలు మొక్కలు నాటాలన్నారు. చెత్తచెదారాన్ని తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, జెడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్ రెడ్డి, ఎంపీడీవో రామ్ రెడ్డి, ఆర్టీసీ డిఎం రమేష్ బాబు, ఎంపీ ఓ సి వి ఎస్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరు వేమన్ రెడ్డి, ఈవో డాక్ నాయక్, ఏపీఓ రామచంద్రనాయక్, మాజీ ఎంపిటిసి బొడ్డుపల్లి సైదులు, రాజు నాయక్, కొడిదాల వెంకటయ్య, బక్కలయ్య, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమానికి జీవితాన్ని అంకితం చేసిన మహోన్నతుడు

కలెక్టర్ నారాయణరెడ్డి

ఘనంగా ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు



నల్లగొండ

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

తెలంగాణ ఏర్పడితే ఈ ప్రాంత ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన వ్యక్తి ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ అని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమానికి ప్రొఫెసర్ జయశంకర్ తన జీవితాన్నే అంకితం చేశారని కలెక్టర్ అన్నారు. 1969 తెలంగాణ ఉద్యమంలో, అంతకు ముందు జరిగిన నాన్ ముల్కీ ఉద్యమంలోనూ ఆయన ఎంతో కృషి చేశారని, ముఖ్యంగా ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుకు తన రచనల ద్వారా తెలంగాణ భావజాలాన్ని వ్యాప్తి చేయడంలో తనదైన శైలిలో కృషి చేశారని అన్నారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టీ. పూర్ణచంద్ర, అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిఆర్ఓ డి. రాజ్యలక్ష్మి, హౌసింగ్ పీడీ రాజ్ కుమార్, డీఎస్ఓ వెంకటేశ్వర్లు, కలెక్టర్ కార్యాలయ ఏవో మోతిలాల్ తదితరులు ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.

ఎస్పీ కార్యాలయంలో...

జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అడిషనల్ ఎస్పీ రాములు నాయక్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ శ్రీనివాస్, ఏఓ శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో ఆచార్య కొత్తపెల్లి జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి జయశంకర్ చిత్రపటానికి పులమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, గౌరవ కౌన్సిలర్లు మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ పితామహుడు ప్రో.జయశంకర్

విగ్రహ ఆవిష్కరణలో ఎమ్మెల్యే బీఎల్ఆర్

మిర్యాలగూడ : తెలంగాణ పితామహుడు ప్రొఫెసర్ జయశంకర్ అని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట నూతనంగా ఏర్పాటు చేసిన జయశంకర్ విగ్రహాన్ని మంగళవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం నిరంతరం పోరాడి ఆజన్మ బ్రహ్మచారి గా ఉండిపోయి తన జీవితం ఉద్యమానికి తెలంగాణ భవిషత్తు కోసం అంకితం చేశారన్నారు. మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ జాతిపితగా ప్రొఫెసర్ జయశంకర్ నిలిచారన్నారన్నారు. ఆయన చూపిన ఆశయాలను నిర్వహించేందుకు అందరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు శంకర్ నాయక్, కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ నాయకులు అన్న భీమోజి నాగార్జున చారి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ

చిట్యాల: చిట్యాల మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నాడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి.అనంతరము మాట్లాడుతూ ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ తెలంగాణ సాధనలో తన అమూల్యమైన సలహాలు సూచనలతో పోరాటాన్ని కి బలం చేకూర్చి తెలంగాణ బాపూజీ గా పేరు పొంధారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి జ్వాల ఆచార్య జయశంకర్ అని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం, రిజిస్టర్ ఆచార్య అల్వాల రవి.పేర్కొన్నారు. ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి పురస్కరించుకొని.మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం, ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలోమంగళవారం అధికారులు విద్యార్థులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలపై అణిచివేతలు, దోపిడీ దాష్టికాలు, ఎండగడుతూ వారి ఆర్తిని ఆకాంక్షలను ఆశయంగా, తన విశ్లేషణలతో మహా ఉద్యమంగా మలచిన తెలంగాణ అస్తిత్వ పతాక ఆచార్య జయశంకర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డి టు విసి ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా మద్దిలేటి, ప్రోగ్రాం ఆఫీసర్లు డా వగ్గు సైదులు, డా ఆనంద్ అధ్యాపకులుపాల్గొన్నారు.



నార్కట్‌పల్లి

పెద్దవూర : మండలం లోని పొట్టేవాని తండా ప్రాథమిక పాఠశాల లో మంగళవారం ప్రోపేసర్ శ్రీ ఆచార్యా జయశంకర్ సార్ జయంతి వేడుకలు కన్నుల పండుగలా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇరుమాది పాపిరెడ్డి మరియు ఉపాధ్యాయురాలు సంధ్య విద్యార్థులు నివాళులు అర్పించి విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

నకిరేకల్ : తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను పట్టణ కార్పెంటర్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక మెయిన్ సెంటర్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, యసరపు వెంకన్న, చౌగోని సైదులు, కార్పెంటర్ అసోసియేషన్ అధ్యక్షులు మోపురి చంద్రమౌళి చారి, ఉపాధ్యక్షులు నాగార్జున చారి, కార్యదర్శి విశ్వజ్ఞాచారి, కోశాధికారి వెంకటాచారి, గౌరవాధ్యక్షులు లక్ష్మయ్య, నరసింహ చారి, సభ్యులు పాల్గొన్నారు.

వరద బాధితుల కోసం విరాళాలు సేకరణ



నవతెలంగాణ అర్వపల్లి

కేరళ వైనాడు వరద బాధితులకు సహాయం కోసం మంగళవారం మండల కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చెరుకు ఏకలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం మండల కార్యదర్శి వజ్జ శ్రీను, సీఐటీయూ మండల కార్యదర్శి వజ్జ సైదులు, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కొప్పోజు సరోజన కెవిపిఎస్ నాయకులు దేవరకొండ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతి

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్



విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతి చెందిన ఘటన సూర్యాపేట మండల పరిధిలోని జాటో తండ ఆవాస ప్రాంతమైన బొజ్యా తండాలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తండాకు చెందిన వాంకుడోత్ నాగు నాయక్(32) లలిత దంపతులు సుతారి పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అయితే మంగళవారం వర్షం రావడంతో ఇంటి దగ్గరే ఉండి నీటి సంపులో ఉన్న నీటిని తీద్దామని మోటార్‌తో మురికి నీరు తీస్తుండగా ప్రమాదవశాత్తు నాగు నాయక్ విద్యుత్తు షాక్ కొట్టి అక్కడికక్కడే మృతి చెందాడు. భార్య లలిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు. మృతునికి ఇద్దరు కుమార్తెలు ఒక బాబు ఉన్నారు.

జయశంకర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

- మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్
- జిల్లావ్యాప్తంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి ప్రొఫెసర్ జయశంకర్ బాటలు వేశారని, ఆయన ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు, మున్సిపల్ కార్యాలయంలో జరిగిన జయశంకర్ జయంతి వేడుకల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. జయశంకర్ చిత్రపటానికి ఆమె పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, మాజీ గ్రంథాలయాల సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, సూర్యాపేట పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సవరాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బూర బాల సైదులు గౌడ్, మాజీ ఎంపీపీ నెమ్మది బిక్షం, మాజీ ఫ్లోర్ లీడర్ ఆకుల లవకుశ, పెన్పహాడ్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బత్తుల ప్రసాద్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అనిల్ రెడ్డి, దేశగాని శ్రీనివాస్, మీనయ్య, కట్ల మురళి, చింటూ, మహిళా నాయకురాలు అంజమ్మ మున్సిపల్ డి ఈ సత్య రావు, సానిటరీ ఇన్స్పెక్టర్ సాలగండ్ల శ్రీనివాస్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శశి కుమార్, ఇంజనీరింగ్ సెక్షన్ ఎస్ ఎస్ ప్రసాద్, అసిస్టెంట్ గౌస్, హెల్త్ అసిస్టెంట్ సురేష్ పాల్గొన్నారు.

టీజేఎస్ నాయకులు కుంట్ల ధర్మార్జున్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో 126 సర్వే నెంబర్లలో పెద్దలు ఆక్రమించిన భూములను ఉద్యమకారులకు పంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మలిదశ



సూర్యాపేట

ఉద్యమకారుల ఐక్యవేదిక అధ్యక్షులు కందుల రమేష్, నాయకులు దొండ శ్రీను, గోవర్ధన్, అంజయ్య, మీర్ అక్బర్, విజయ్, సికిందర్, బాబా, లింగరాజు, బత్తిని వెంకటేష్, భారీ ఖాన్, తన్నీరు వాసుదేవ్, గజ్జల వెంకట్ రెడ్డి, ఉన్న సత్యనారాయణ, రఫీ, శ్రీకాంత్, బొడ్డు శంకర్, కే లింగయ్య, కందిమల్ల శంకర్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట కలెక్టరేట్: ప్రొఫెసర్ జయశంకర్ జయంతి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయములో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లతా మాట్లాడారు. జయశంకర్ తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసి ఆజన్మ బ్రహ్మచారిగా జీవించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరేట్ సూపరిటెండెంట్స్ హేమమాలిని, శ్రీలత, పద్మారావు జిల్లా అధికారులు డిటిడిఓ శంకర్, సిపిఓఎల్. కిషన్, డిసిడిఓ లత, ఐసిడిఎస్ పిడి నరసింహారావు, శ్రీనివాసరావు, టిఎన్‌జివో జిల్లా కార్యదర్శి దున్న శ్యామ్, నరహరి పాల్గొన్నారు.

తుంగతుర్తి: బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జయశంకర్ జయంతి వేడుకలను నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్,యాకు నాయక్, గునిగంటి సంతోష్,తడకమల్ల రవికుమార్,వెంకన్న, రాములు,బిక్షం నాయక్,రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎస్) :మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో జయశంకర్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఎండి హసీం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ ఎంపీఓ బీస్ రాజేష్ ఏపీఎం మంజుల ఏపీవో ఈశ్వర్, స్వామి, హసన్ అలీ, విజయ్, భాస్కర్, సుధాకర్ ఉన్నారు.

చివ్వెంల : ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో జయశంకర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎంపీడీఓ చక్రాల సంతోష్ కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ దయాకర్, సూపరెండెంట్ విజయలక్ష్మి సీనియర్ అసిస్టెంట్ శ్రీధర్ నాయుడు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



సూర్యాపేట కలెక్టరేట్

చిలుకూరు: తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తిదాయకమైన వ్యక్తి జయశంకర్ అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కిత వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండలంలోని రామాపురం గ్రామంలో జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల అలంకరణ చేసి అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ కోసం తెలంగాణ ఉద్యమంలో ఆయన చూపిన ప్రతిభ గొప్ప స్ఫూర్తిదాయకం అన్నారు. అటువంటి వ్యక్తి జయంతిని జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు తెలంగాణ కోసం పోరాడిన వ్యక్తి తెలంగాణ రాష్ట్రం ఏర్పడినాక లేకపోవడం దురదృష్టకరమన్నారు ఈ కార్యక్రమంలో పాయిలి కోటేశ్వరరావు జనపనేని జానకి కృష్ణారావు గన్న అశోక్ ఎస్. కె హస్నా మీసాల గంగా లింగయ్య గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



కోదాడ రూరల్..

పెన్‌పహాడ్: జయశంకర్ జయంతి సందర్భంగా.. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఇన్‌చార్జి తహసిల్దార్ ధరావత్ లాలునాయక్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ జంజనాల వెంకటేశ్వరరావు జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ సంజీవ్, సూపరిడెంట్ బాణాల శ్రీనివాస్, ఆర్ఐలు రంజిత్ రెడ్డి, అజీజ్, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ సంపత్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ రాధ, జూనియర్ అసిస్టెంట్ పుష్పలత, టైపిస్టు మహేష్, కంప్యూటర్ ఆపరేటర్స్ సైదులు, విశ్వం, శివ, టెక్నికల్ అసిస్టెంట్స్ అనూష, బుచ్చన్న, వెంకటేశ్వర్లు, ఏకస్వామి, కంప్యూటర్ ఆపరేటర్ సరోజ, అటెండర్స్ వెంకన్న, ఉదయ్ కుమార్, మోక్షిత్, రికార్డు అసిస్టెంట్లు సైదులు, సైదమ్మ, యేసు, నజీర్, అజారుద్దీన్, సునీత, పిచ్చమ్మశేఖర్, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్: పట్టణంలోని పశువైద్యశాలలో జయశంకర్ జయంతి వేడుకలు అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రామచంద్రరావు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. కెఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో, కళాశాల ప్రిన్సిపాల్ రమణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జయశంకర్ ఆశయాలు నేటి యువతకు ఆదర్శం కావాలని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా కార్మిక విభాగం ప్రధాన కార్యదర్శి షేక్ నయీమ్ అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా కన్వీనర్ ఎడి మజాహార్ ఆధ్వర్యంలో పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

అలాగే.. తెలంగాణ ఉద్యమకారుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయపూడి వెంకటనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం జయశంకర్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షలు నెరవేరాలని సమైక్యవాదుల చేతిలో నలిగిపోతున్న తెలంగాణను కాపాడుకోవాలనే దృక్పథంతో జయశంకర్ సిద్ధాంతం రూపొందించారని అన్నారు.

అర్వపల్లి : జయశంకర్ జయంతి వేడుకలను మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో డి సందీప్ కుమార్ ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆపరేటర్లు సంతోషా రేణుక నవీన్ ఈజీఎస్ టెక్నాల సిబ్బంది దీపిక నాగమణి సందీప్ కార్యాల సిబ్బంది పాల్గొన్నారు

నూతనకల్:జయశంకర్ జయంతి వేడుకలను మంగళవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. గ్రామశాఖ అధ్యక్షుడు మొగుళ్ళ వెంకన్న జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మోరగుండ్ల సైదులు, కొత్వాల మహేష్ గౌడ్, సంగినేని సురేందర్, బొడ్డుపెల్లి సతీష్, కొత్వాల సురేష్ గౌడ్, జక్కుల వెంకన్న పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్ కే యాకూబ్



నవతెలంగాణ-గరిడేపల్లి

పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్‌కే యాకూబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ. పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఆగస్టు 8న బంధు నిర్వహించాలని కార్మికులకు పిలుపునిచ్చాడు. పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, అర్హత ఉన్న పంచాయతీ కార్మికులకు కారోబార్లుగా, బిల్ కలెక్టర్లుగా ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. వేతనాలు డైరెక్ట్ గా ప్రభుత్వం ఇవ్వాలని, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, సంవత్సరానికి రెండు జతల యూనిఫాం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండ సైదులు, గోపాలకృష్ణ, నర్సయ్యలు నాగరాజు అశోక్ పాల్గొన్నారు.

న్యాయవాదులు విధుల బహిష్కరణ

నవతెలంగాణ హుజూర్ నగర్



జనగాం వం కేంద్రంలో టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఒక కేసు విషయమై వివరాలు తెలుసుకోవడానికి వెళ్లిన న్యాయవాద దంపతులు అమృత రావు కవితలపై జరిగిన దాడికి నిరసనగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విధులు బహిష్కరించి న్యాయస్థానం ముందు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ ఇటీవల కాలంలో దేశవ్యాప్తంగా న్యాయవాదులపై భౌతిక దాడులు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు సిహెచ్ యాదగిరి కుక్క డప్పు బాలకృష్ణ వట్టికూటి అంజయ్య నాగేశ్వరరావు వెంకటేష్ శంకర్ శ్రీనివాసరావు శ్రీను నాయక్ రమణారెడ్డి విశ్వనాథం పాల్గొన్నారు.

రేపు వ్యకాస రౌండ్ టేబుల్ సమావేశం

నవతెలంగాణ కోదాడరూరల్

ఈ నెల 8న గురువారం ఉదయం 11 గంటలకు పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆవరణలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్ కేటాయింపులు వ్యవసాయ కార్మికుల వాటా అట్లాగే కనీస వేతన చట్టం అమలుపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి సబ్బండ వర్గాలు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా పాలక ప్రభుత్వాలు వ్యవసాయ కార్మికుల జీవన పరిస్థితులు మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో జరుగు రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

పేదల సొంతింటికల నిజం చేయడమే ధ్యేయం

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్

ఇల్లు లేని నిరుపేదల సొంతింటి కలను నిజం చేయడమే తమ ప్రభుత్వం ధ్యేయమని రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్‌లోని ఆదర్శ కాలనీలో నిర్మాణంలో ఉన్న నివాసాలను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ళ నిర్మాణం వేగవంతంగా పూర్తి చేసి లబ్దిదారులకు అందించాలని అధికారులనూ, కాంట్రాక్టర్‌ను మంత్రి ఆదేశించారు. లబ్దిదారుల ఎంపిక కూడా పూర్తిగా పారదర్శకంగా ఉంటుందని హుజూర్‌నగర్ పట్టణంలో ఇల్లులేని వారి అందరికి ఇల్లులు ఇస్తామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇల్లుల చొప్పున మొత్తం 4.5 లక్షల ఇందిరమ్మ ఇల్లులు నిర్మించుటకు ప్రభుత్వం నిర్ణయం



తీసుకుందని అలాగే త్వరలోనే ఆదర్శ కాలనీ లోని 2160 ఇళ్ళ నిర్మాణం పూర్తి చేసి నిరు పేదల జీవితాలలో వెలుగు నింపుతానని తెలిపారు. అనంతరం క్రిస్టియన్ స్మశాన వాటిక నిర్మాణ పనులను



పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం ఐటిఐ కళాశాల, ఏటిసి సెంటర్ నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఆర్డీవో శ్రీనివాస్, కమిషనర్ శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చన రవి, వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ..

మంగళవారం హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన లబ్ధిదారులకు 325 చెక్కులను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్‌తో కలిసి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతను ఇస్తుందని అన్నారు. తదుపరి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా స్థానిక ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలను సందర్శించి వైద్యశాలలో రోగులకు అందుతున్న వైద్య చికిత్సలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, డి సి హెచ్ ఎస్ వెంకటేశ్వర్లు, వైద్యశాల సూపర్ టేటండెంట్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

పట్టువదలని విక్రమార్కుడు మందుల సామేలు

- నియోజకవర్గ మీడియా ఇన్‌చార్జి కందుకూరి లక్ష్మయ్య



నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరిలో జూనియర్ కళాశాల ఏర్పాటు కలని పట్టు వదలని విక్రమార్కుడిలా సీఎంతో కొట్లాడి కళాశాల కల నెరవేర్చిన ఎమ్మెల్యే మందుల సామేలు అని తుంగతుర్తి నియోజకవర్గ మీడియా ఇన్‌చార్జి కందుకూరి లక్ష్మయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేకమంది ఎమ్మెల్యేలు మాటిచ్చి నెరవేర్చలేని కళాశాలకలను సామేలు సాధించారన్నారు. ముఖ్యమంత్రిని కలిసి మాట తీసుకోవడం సీఎం ఆఫీసులో సంతకం పెట్టించడం ఫైనాన్స్ శాఖ నుండి క్లియరెన్స్ ఇప్పియడం నిన్న బోడాఫ్ ఇంటర్మీడియట్ అధికారులు భవనాన్ని పరిశీలించడం అన్ని సంపూర్ణంగా పూర్తి చేసుకొని ఈరోజు తెలంగాణ ప్రిన్సిపల్ సెక్రెటరీ బి వెంకటేశం నుండి జీవో కాపీని అందుకుంటున్న మందుల సామేలుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

దశాబ్దాల కల నెరవేరింది..

సుమారు మూడున్నర దశాబ్దాల జూనియర్ కళాశాల ఏర్పాటు కలని ఎమ్మెల్యే మందుల సామేలు పట్టుబట్టి నెరవేర్చారని కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎల్సోజ్ నరేష్, అధ్యాపకులు గాదరబోయిన లింగయ్య అన్నారు. మంగళవారం తెలంగాణ ప్రిన్సిపల్ సెక్రెటరీ బి. వెంకటేశం నుండి జీవో కాపీని ఎమ్మెల్యే అందుకుంటున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నుండి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఎం ముత్యాలు

నవతెలంగాణ-కోదాడరూరల్



ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఎం ముత్యాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలో సీఐటీయూ జిల్లా కమిటీ పిలుపు మేరకు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎంఈఓ కార్యాలయంలో సిసిఓ ప్రమీలకి మెమోరాండం అందించి మాట్లాడారు. మధ్యాహ్న భోజన సంఘాన్ని స్వచ్ఛంద సేవా సంస్థలకు అప్పజెప్పాలని సీఎం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని లేదంటే ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. పెండింగ్లో ఉన్న బిల్లులు చెల్లించాలని ముఖ్యమంత్రి స్వచ్ఛంద సేవా సంస్థలకు అప్పజెప్పడం అనేటీరు బాగాలేదని వారన్నారు. మూడు వేల రూపాయల వేతనం ఇస్తున్నానని చెప్పి ప్రభుత్వం నేటికీ అమలు చేయటం లేదన్నారు. ఇటీవల జరిగిన బడ్జెట్లో మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రభుత్వం మొండి చేయి చూయించిందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం పెండింగ్ బిల్లులు వేతనాలు విడుదల చేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షురాలు గురజాల తిరుపతమ్మ ,సైదమ్మ, వెంకటరమణ, పవిత్రమ్మ, సుజాత పాల్గొన్నారు.

తాగునీటి ట్యాంకులను శుభ్రం చేయాలి



నవతెలంగాణ-చింతలపాలెం

తాగునీటిని అందించే ట్యాంకులను శుభ్రం చేయాలని తహశీల్దార్ సురేందర్ రెడ్డి, ఎంపిడిఓ పవన్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛదనం, పచ్చదనంలో బాగంగా మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో మంగళవారం నాడు తాగునీటిని అందించే ట్యాంకులను శుభ్రం చేయాలని అన్నారు. అదేవిధంగా క్లోరినేషన్, ఇంకుడు గుంతల ఏర్పాటు, చెరువులను సంరక్షణ, కలుషితం కాకుండా చూడటం లాంటి పనులను పూర్తి చేసి వేగవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు, ఆయా గ్రామాల గ్రామపంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

పులిచింతలకు కొనసాగుతున్న ప్రవాహం

నవతెలంగాణ-చింతలపాలెం



పులిచింతల ప్రాజెక్టుకి నీటి ప్రవాహం కొనసాగుతోంది. పులిచింతల ప్రాజెక్టు నాగార్జున సాగర్ గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేయడంతో పులిచింతల ప్రాజెక్టు ఇంకా నీటి ప్రవాహం పెరిగే అవకాశం ఉంది. ప్రాజెక్టుకి 3,71,605 క్యూసెక్కుల నీరు రాగా, ప్రాజెక్టు అధికారులు 6 రేడియల్ గేట్లను 2.5 మీటర్ల ఎత్తి, 1,08,895 క్యూసెక్కుల నీటిని కిందికి వదులుతున్నారు. పూర్తి స్థాయి నీటి మట్టం 45.77 టీఎంసీలు కాగా ప్రస్తుత నీటినిల్వ 22.74 టీఎంసీలగా ఉంది. పూర్తిస్థాయి నీటి మట్టం 175 అడుగులకు గాను 157 అడుగుల నీటి మట్టం ఉందని అధికారులు చెబుతున్నారు.

దారిదోపిడీ దొంగల అరెస్టు, రిమాండ్

నవతెలంగాణ-నేరేడుచర్ల

దారి దోపిడి దొంగతనాలకు పాల్పడిన దొంగలను అరెస్టు చేసి రిమాండ్ పంపినట్లు హుజుర్నగర్ సిఐ చరమందారాజు తెలిపారు. మంగళవారం ఎస్సై రవీంద్ర నాయక్‌తో కలిసి ఆయన తెలిపిన వివరాల ప్రకారం గత నెల జూలై 31న మాడుగుల పల్లి మండలం అభంగాపురం గ్రామానికి చెందిన షేక్ సోహెల్ తండ్రి బాల సైదా నేరేడుచర్ల నుండి పెన్‌పహాడ్ మండలం అనాజిపురంకు ట్రాక్టర్‌పై వెళుతుండగా మార్గమధ్యలో పెంచికల్ దిన్న చేరుకోగానే నేరస్తులు సిద్ధపంగు నరేష్(31) తండ్రి కోటయ్య, సిద్ధపంగు అజయ్(20)అలియాస్ అజ్జు తండ్రి ప్రభాకర్ ఇద్దరు నేరస్తులు కారుపై వచ్చి ట్రాక్టర్‌ను ఆపి అతని కొట్టి, సెల్ ఫోన్ పగలగొట్టి, అతని వద్దనున్న రూ.20 వేల నగదును దొంగతనం చేసి పారిపోయారు. నేరస్తులు ఇద్దరు దొంగతనం చేసిన డబ్బులు 11,000 రూపాయలను జల్సాలకు వాడుకొని గత సోమవారం



పెంచికల్ దిన్న గ్రామానికి వచ్చి నేరానికి ఉపయోగించిన కారు దాచిపెట్టి, కల్లూరు గ్రామ శివారులో ఉండగా వారిని పట్టుకున్నట్టు తెలిపారు. దొంగిలించిన సొత్తులో రూ.9,000 నగదు మరియు నేరానికి ఉపయోగించిన కారు నెంబర్ టిఎస్ జీరో ఫైవ్ 1214 నెంబర్ గల కారును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

గుంతలమయంగా రహదారి



నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని కట్ట కొమ్ముగూడెం వెళ్లే రహదారి గుంతల మయంగా మారింది. ముఖ్యంగా పెరిక భవన్ నుండి 65 నెంబర్ జాతీయ రహదారి వరకు ఉన్న రహదారిపై తీవ్రంగా గుంతలు ఏర్పడ్డాయి. ఈ రహదారి గుండా వాహనాలు అధికంగా పట్టణంలోకి జాతీయ రహదారి నుండి వస్తుంటాయి. అంతేకాకుండా అనేకమంది ముఖ్యులు విద్యావేత్తలు పట్టణవాసులు తెల్లవారుజామున జాతీయ రహదారికి అనుకుని ఉన్న క్రీడాస్థలంలో వాకింగ్ కు వెళుతూ ఉంటారు. ఈ గుంతల వలన పాదాచారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలు కురవడంతో ఆ గుంతలలో నీరు చేరడంతో అటుగా నడుచుకుంటూ వెళ్లే వారిపై ఆ బురద పడడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి కనీసం గుంతలను అయినా పూడ్చాలి అని కోరుతున్నారు.

అమరజీవిని అగౌరవపరచొద్దు

నవతెలంగాణ కోదాడరూరల్

రాష్ట్రంలోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును మార్చి తెలుగు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన అమరజీవి పొట్టి శ్రీరాములును అగౌరవ పరచవద్దని పలువురు ఆర్యవైశ్య సంఘ నాయకులు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరారు. సోమవారం రాత్రి స్థానిక కాశీనాదం ఫంక్షన్ హాల్లో వివిధ విభాగాల సమీక్ష సమావేశంలో పాల్గొన్న మంత్రిని కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వైశ్య సంఘ నాయకులు మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు 58 రోజులు ఆమరణ దీక్ష చేసి ప్రత్యేక ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు చేయించిన ఘనుడన్నారు నేటికీ పొట్టి శ్రీరాములు ను తెలంగాణ ఆంధ్ర ప్రాంత ప్రజలు మరిచిపోలేరన్నారు హైదరాబాదులోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి పేరు మార్చే ప్రతిపాదనను ప్రభుత్వం పునః పరిశీలించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు మా శెట్టి అనంత రాములు, కోశాధికారి తెల్లాకుల వెంకటేశ్వర్లు, నాయకులు గరినె శ్రీధర్, చెన్నకేశవరావు, ఇమ్మడి రమేష్ ,నల్లపాటి శ్రీనివాసరావు, వంగవీటి శ్రీనివాస్ రావు, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో పడిన ప్రభుత్వంలో ఎన్విరామ గృహ నిర్మాణ పథకంలో జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా డిమాండ్ చేశారు.ఆలేరు మండల కేంద్రంలో మంగళవారం రహదారి బంగ్లా వద్ద నిర్వహించిన ఆ సంఘం సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు.జిల్లాలో అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ, నివాసయోగ్యకరమైన పట్టా స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో జిల్లా లోని వర్కింగ్ జర్నలిస్టులకు కచ్చితంగా మొదటి ప్రాధాన్యత కల్పించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు శనిగరం శ్రీనివాస్,ఆలేరు పట్టణ అధ్యక్షులు చింతకిందివెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గంగాదారిశ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.



బెల్ట్‌షాపులు నడిపితే కఠిన చర్యలు

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మండల వ్యాప్తంగా ఎవరైనా బెల్ట్ షాపులు నడిపిస్తే కేసులు నమోదు చేసి కఠినచర్యలు తీసుకుంటామని ఎస్సై జగన్ తెలిపారు. మండలంలో బెల్ట్‌షాపులు నిర్వహిస్తున్న వారిని మంగళవారం పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు.ఎవరైనా బెల్ట్‌షాప్ నిర్వహిస్తే సమాచారం అందించాలని కోరారు.సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు.బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న వారిపై కేసులు నమోదు చేసిన సమయంలో ప్రజలు వారి తరపున మాట్లాడడానికి స్టేషన్‌కు రావొద్దన్నారు.



కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలను విడనాడాలి

- రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్



కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలు విడనాడి, వ్యవసాయ రంగాన్ని, రైతాంగాన్ని కాపాడేందుకు చర్యలు చేపట్టాలని రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ అన్నారు.మంగళవారం పట్టణకేంద్రంలోని సుందరయ్యభవన్‌లో రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు మేక అశోక్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయరంగానికి నిధులు పెంచాలని, కనీస మద్దతుధరల చట్టం చేయాలని కోరారు.రుణమాఫీ చేయాలని, ఎరువుల సబ్సిడీకి కోత విధించడాన్ని ఆపాలని, ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచాలని, పరిశోధనరంగాన్ని కార్పొరేట్ విత్తన కంపెనీలకు అప్పగించొద్దని డిమాండ్ చేశారు.పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్ రైతులను, వ్యవసాయరంగాన్ని పూర్తిగా మోసం చేసిందన్నారు.వ్యవసాయరంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు పూనుకున్నదన్నారు.ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా ప్రధానకార్యదర్శి మాటూరి బాలరాజుగౌడ్, నాయకులు మంగనర్సింహులు, బూరుగు కృష్ణారెడ్డి, కోట రామచంద్రారెడ్డి, కోమటిరెడ్డిచంద్రారెడ్డి, పొట్ట శ్రీను, బబ్బురు పోశెట్టి,గన్నెబోయిన విజయభాస్కర్ ,ర్యాకల శ్రీశైలం పాల్గొన్నారు.





మందుల కులసంఘం జిల్లా అధ్యక్షునిగా పిన్నపురాళ్ల గుట్టస్వామి

నవతెలంగాణ-చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లాకేంద్రంలో మందుల కులసంఘం సమావేశం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సింగజోగి శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి వరగంటి రమేశ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వివేకానంద ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని బొల్లేపల్లి గ్రామానికి చెందిన పిన్నపురాళ్ల గుట్టస్వామిని జిల్లా అధ్యక్షునిగా నియామకం చేశారు. గుట్టస్వామి ఆధ్వర్యంలో ఆ సంఘం నాయకులు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని కలిసి శాలువాలు కప్పి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం గుట్టస్వామి చౌటుప్పల్‌లో విలేకర్లతో మాట్లాడుతూ మందుల కులస్తుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషిచేస్తానన్నారు.తనను జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు ఆ సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు, కులస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

చేనేత కుటుంబంలో మెరిసిన ఇద్దరు ఇంజనీర్ ఉద్యోగులు

- అభినందించిన గ్రామస్తులు

నవతెలంగాణ-రామన్నపేట





రామన్నపేట మండలంలోని లక్షాపురం గ్రామానికి చెందిన ఒక చేనేత కుటుంబంలో ఇద్దరు కొడుకులకు ఆర్అండ్‌బీ ఏఈఈ ఉద్యోగాలు మెరిసిపోయాయి. చేనేత కుటుంబానికి చెందిన బోడ కృష్ణయ్య కళమ్మ దంపతులు చేనేత వృత్తి చేస్తూ జీవనం సాగిస్తున్నారు. వీరికి బాలరాజు, నవీన్ అనే ఇరువురు కుమారులు. ఇటీవల టీజీపీఎస్‌సీ ప్రకటించిన ఏఈఈ ఉద్యోగ ఫలితాలలో చిన్న కొడుకు నవీన్ 14, పెద్దకొడుకు బాలరాజు 62 ర్యాంకు సాధించి, ఆర్అండ్‌బీ ఏఈఈ గెజిటెడ్ ఉద్యోగాలు పొందారు. తమ ఇద్దరు కుమారులు ఉద్యోగాలు సాధించడం పట్ల తల్లిదండ్రుల ఆనందానికి అవధు ల్లేకుండా పోయాయి.గ్రామంలో అనేకమంది యువతకు వీరు స్ఫూర్తి దాయకంగా నిలిచారని పేర్కొంటూ గ్రామస్తులు వారిని ప్రత్యేకంగా అభినందించారు.

యాదాద్రి దేవస్థానం నుండి 26 మంది ఉద్యోగులు బదిలీ

- ఇతర ఆలయాల నుండి 21 మంది యాదాద్రి దేవస్థానానికి రాక
- 20 మంది ఉద్యోగులే గుట్ట నుండి రిలీవ్
- మరో ఆరుగురి బదిలీపై సస్పెన్స్

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనారసింహస్వామి ఆలయానికి చెందిన 26 మంది ఉద్యోగులు రాష్ట్రంలోని వివిధ దేవాలయాలకు బదిలీ అయ్యారు బదిలీ అయిన వారిలో ఏఈఓలో గజ్వేల్ రమేష్‌బాబు (వేములవాడ)జి. శ్రావణ్ (వేములవాడ)సూపరింటెండెంట్లు సురేందర్(కొమురవెల్లి) శ్రీలత (వేములవాడ)అశోక్(వేములవాడ) వెంకటప్రసాద్ (వేములవాడ) సీనియర్ అసిస్టెంట్స్ యం క్రిష్ణ స్వామి(బద్రాచలం) బి.శంకర్ (వేములవాడ), లక్ష్మీనర్సయ్య (వేములవాడ), వి.శ్రీకాంత్ (వేములవాడ). యం. నర్సింహ్మా (వేములవాడ). జూనియర్ అసిస్టెంట్ లు ఎస్. నరసింహులు. (కొమురవెల్లి).కే సింహాచారి. (వేములవాడ),ఏ నరేందర్ (వేములవాడ), వి పరమేష్ (వేములవాడ),జి లక్ష్మణ్ వేములవాడ, ఏ.ఆగంరెడ్డి (భద్రాచలం).పి లక్ష్మీ నరసింహ (వేములవాడ).డి నరేష్ (బాసర) ఉన్నారు కాగా ఇక దేవాలయాల నుండి 21 మంది ఉద్యోగులు యాదాద్రి దేవాలయానికి బదిలీలపై వచ్చారు టి.రామేశ్వరరావు (వేములవాడ),బి.అంజయ్య (కొమురవెల్లి), ఏఈఓలు పీ.నవీన్ (వేములవాడ),ఎస్.భవాని రామకృష్ణ (భద్రాచలం),సూపరింటెండెంట్లు కె.నిరంజన్‌కుమార్ (భద్రాచలం),కె.నటరాజ్ (వేములవాడ),ఎన్ మహేష్ (వేములవాడ జి శ్రీనివాస్ వేములవాడ) సినియర్ అసిస్టెంట్లు పి శ్రీనివాస్ (వేములవాడ)ఎం రవీందర్ (వేములవాడ)ఎస్ పవన్ కుమార్ (వేములవాడ)ఆర్ రమేష్ (వేములవాడ)పి రాజేందర్ (వేములవాడ) జూనియర్ అసిస్టెంట్ లు పి మాధవి (కొమురవెల్లి)ఈ సందీప్ కుమార్ (కొమురవెల్లి)బి రామచంద్ర (భద్రాచలం)టి గోపాల్ సింగ్ (బాసర)సిహెచ్ లింగయ్య (వేములవాడ)లింగంపల్లి రాజేందర్ (వేములవాడ)కే నాగేష్ రాజు (వేములవాడ)ఎన్ తిరుపతి వేములవాడలో ఉన్నారు. 26 మందికి 20మంది ఉద్యోగులే రిలివ్ గుట్ట నుండి 26 మంది ఉద్యోగులు బదిలి కాగ 20 మంది ఉద్యోగులే రిలివ్ అయ్యారు. ఇతర ఆలయాల నుండి 21 మంది ఉద్యోగులే ఇక్కడకు వచ్చారు. మరో ఆరుగురు ఉద్యోగుల బదిలీపై సస్పెన్స్ ఏర్పడింది.

బొల్లేపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని తనిఖీ చేసిన డీఎంహెచ్ఓ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని బొల్లెపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మనోహర్‌రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. బొల్లెపల్లి వైద్య సేవలపై ఆరా తీశారు.తదనంతరం ఆశాడే సందర్భంగా మాట్లాడుతూ ఆశాలందరూ ఫీవర్‌సర్వేలో పాల్గొనాలని డోర్ టు డోర్ సర్వే చేసి స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో పాల్గొనాలని దిశ నిర్దేశం చేశారు. తదుపరి జిల్లా టీకాల అధికారి డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి పిల్లవానికి వాక్సినేషన్ అందించాలని, ప్రతి పిల్లవాడు తల్లిపాలు తీసుకునేలా ఆరోగ్య విద్య అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి మధుసూదన్‌రెడ్డి, సాయిరెడ్డి, సత్యనారాయణ, సత్యవతి,ఇన్‌చార్జి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కొండా మురళీమోహన్, పర్యవేక్షక సిబ్బంది హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



ప్రజాసమస్యలపై పోరాటాలను విస్తృతం చేయాలి

- సీపీఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



ప్రజాసమస్యలపై పోరాటాలను విస్తృతం చేయాలని సీపీఐ జాతీయకౌన్సిల్ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండలకేంద్రంలోని వెంకటేశ్వరగార్డెన్‌లో నిర్వహించిన ఆ పార్టీ నారాయణపురం,చౌటుప్పల్ మండలాల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు.డిసెంబర్ 26తో సీపీఐ ఏర్పడి 100 ఏండ్లు పూర్తవుతుందన్నారు. శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని పార్టీ నిర్మాణం తో పటు ప్రజాసంఘాలను పటిష్ట పరిచేందుకు మండల,జిల్లాల వారిగా విస్తృతస్థాయి సమావేశాలు నిర్వహిస్తుందన్నారు.ఈ నెల 16న భువనగిరి జిల్లా స్థాయి విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తామన్నారు.ఈనెల 22, 23,24వ తేదీల్లో వరంగల్ పట్టణంలో సీపీఐ రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇటీవల నిర్వహించిన శాసనసభలో ప్రజల పక్షాన అన్ని బిల్లులపై చర్చ సజావుగా జరిగిందన్నారు.రైతు రుణమాఫీ లో నెలకొన్న సాంకేతిక సమస్యలను అధిగమించి అందరికీ వర్తింపచేయాలన్నారు.మునుగోడు,దేవరకొండ ప్రాంత ప్రజలకు సాగునీరు అందించేందుకు నిర్మించ తలపెట్టిన దిండి ఎత్తిపోతల పథకానికి రూ.3 వందల కోట్లు కేటాయించిన ప్రభుత్వం డీపీపీ రూపొందించి పర్యావరణాలు మతులు పొందాలన్నారు. యుద్ధ ప్రాతిపదికన పనుల చేపట్టాలని కోరారు.మండల కేంద్రంలోని సర్వేనెం.255 లోని ప్రభుత్వ భూమిలో పోలీసు బెటాలియన్ ఏర్పాటు చేయాలనుకోవడం దుర్మార్గమైన చర్య అన్నారు.సాగు భూముల్లో పోలీస్ బెటాలియన్ ఏర్పాటు చేయెద్దన్నారు. ఈ సమావేశంలో సీపీఐ యాదాద్రి భువనగిరి,నల్లగొండ జిల్లాల కార్యదర్శి గోదా శ్రీరాములు, నెల్లికంటి సత్యం,జిల్లా కౌన్సిల్ సభ్యులు బచ్చనగోని గాలయ్యపీఎన్ఎం రాష్ట్ర కార్యదర్శి కే.శ్రీనివాస్,చౌటుప్పల్ పట్టణ కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి, నారాయణపురం మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్,నాయకులు చిలువేరు అంజయ్య,కలకొండ సంజీవ తదితరులు పాల్గొన్నారు.



యజ్ఞ ఫౌండేషన్ సేవలు స్ఫూర్తిదాయకం

- పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య

నవతెలంగాణ-రామన్నపేట

జిల్లాలోని చౌటుప్పల్ మండల అంకిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన యజ్ఞ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమని పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్య అన్నారు.యజ్ఞ ఫౌండేషన్ సభ్యులు మంగళవారం మండలంలోని వెల్లంకి గ్రామంలో ఉన్న ఆచార్య కూరెళ్ళ గ్రంథాలయాన్ని వారు సందర్శించి, పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ కూరెళ్ళను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆచార్య గ్రంథాలయంలో ఉన్న భారతీయ సంస్కృతి, ఇతిహాసాలు, మహనీయుల జీవిత కథల పుస్తకాలు, తెలంగాణ కవుల నవలలు, వివిధ పోటీ పరీక్షల పుస్తకాల వివరాలను యజ్ఞ ఫౌండేషన్ సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో యజ్ఞ ఫౌండేషన్ అధ్యక్షులు పాలెం వెంకటేష్, కలెట్ల అరుణ్‌సాగర్, యాట మహేందర్, బడుగు హరినాథ్, అంతటి సాయిరాజా, నల్ల ఉదయ్ కిరణ్, గంజి విజయ్, నల్ల బూమిక, కాకులారం రాణా ప్రతాప్ రెడ్డి, జయప్రద తదితరులు పాల్గొన్నారు.

రైలులో ప్రయాణిస్తున్న నిండు గర్భిణీ సుఖప్రసవం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

రైలు ప్రయాణిస్తున్న నిండు గర్భిణీకి సుఖ ప్రసవం చేసిన సంఘటన భువనగిరి రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. ఈఎంటీ తెలిపిన వివరాల ప్రకారం.. హీనా కటోన్ అనే నిండు గర్భిణి సికింద్రాబాద్ నుంచి గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్‌లో బీహార్ రాష్ట్రం పాట్నాకు ప్రయాణిస్తున్న క్రమంలో గర్భిణీకి పురిటినొప్పులు ఎక్కువ కావడంతో 108కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న యాద గిరిగుట్ట 108 అంబులెన్స్ భువనగిరి రైల్వేస్టేషన్‌లో సంఘటనాస్థలానికి చేరుకుని , వెంటనే స్పందించి అక్కడికి వెళ్లారు. వెళ్లిన వెంటనే గర్భిణీ తీవ్రమైన పురిటి నొప్పులతో బాధపడుతూ ఉండడంతో ఈఎంటి విష్ణు మోహన్ రెడ్డి భువనగిరి రైల్వేస్టేషన్‌లో నిలిపివేసిన ట్రైన్‌లోనే కాన్పు నిర్వహించారు.మూడో కాన్పులో హీనాకాటున్ పండంటి ఆడబిడ్డకు జన్మనిచారు.వారికి మెరుగైన ప్రథమ చికిత్స కోసం భువనగిరి జిల్లా ఆస్పత్రికి తల్లీబిడ్డను తరలించారు. 108 సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం తల్లి బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉన్నట్లు తెలిపారు.అక్కడ రైల్వే సిబ్బంది, ప్రయాణికులు 108 సిబ్బంది కాన్పు నిర్వహించినందుకు ఈఎంటీ విష్ణు మోహన్‌రెడ్డికి, పైలెట్ మహేష్‌కు ప్రశంసించి అభినందనలు తెలిపారు.



తొలి దశ ఉద్యమ సారథి కొత్తపల్లి జయశంకర్ జయంతి

నవతెలంగాణ-ఆలేరు టౌన్

తొలి దశ తెలంగాణ ఉద్యమ సారథి, ప్రొఫెసర్ జయశంకర్ జయంతి ఆలేరు పురపాలక సంఘంలో మంగళవారం కమిషనర్ కే లక్ష్మికౌన్సిలర్ బేతి రాములు, పురపాలక సిబ్బందితో కలిసి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

మండల పరిషత్ కార్యాలయంలో

మండల పరిషత్ కార్యాలయంలో జయశంకర్ ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్ ఆధ్వర్యంలో చిత్ర పటానికి పూలమాలలేసి జయంతి నిర్వహించారు.ఈ కార్యక్రమంలోఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్, ఎంపీఓ అనురాధ దేవి, పర్యవేక్షకులు హరితా దేవి, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ విజయ్, మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా శ్రీనివాసపురంలో ఆలేరు మండలం శ్రీనివాసపురం గ్రామంలో కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు చిత్రపటానికి పూలమాలలు వేసి నిర్వహించారు.



భువనగిరిలో..

ఆలేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక బాల బాలికల పాఠశాలలో, టంగుటూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వడ్ల నవ్యశోభన్‌బాబు, పంచాయతీ కార్యదర్శి శ్రీలత, అంగన్వాడీ టీచర్ రజిత ,మంజుల, చౌడబోయిన ప్రమీల,కల్యాణి,,మల్లం రాజమ్మ, దండలక్ష్మమ్మ, చౌడబోయిననర్సయ్య, పారుపల్లి శ్రీకాంత్, గ్రామపంచాయతీ సిబ్బంది మల్లం సంజీవులు నిడిగొండ మహేష్ పాల్గొన్నారు.కొలనుపాక గ్రామపంచాయతీ ఆవరణలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను పురస్కరించుకుని చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.గ్రామపంచాయతీ ఆవరణలో ప్రొఫెసర్‌జయశంకర్ రాష్ట్ర ఏర్పాటుకు పోరాడారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో సెక్రెటరీ రామకృష్ణ, కార్యాలయ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

భువనగిరికలెక్టరేట్ : ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి అదనపు కలెక్టర్ పి.బెన్‌షాలోమ్ పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్మోహన్ ప్రసాద్, జిల్లా లీడ్‌బ్యాంకు మేనేజర్ శివరామకృష్ణ, ఇన్‌చార్జి జిల్లా విద్యాశాఖ అధికారి ప్రశాంత్‌రెడ్డి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ పార్థసింహారెడ్డి,ఉద్యోగులు పాల్గొన్నారు.

రాజపేట: రాజపేట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాముకుంటలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ప్రధానోపాధ్యాయులు చందా రమేశ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూలమాలలేసి వారి యొక్క గొప్పతనం గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సత్యానందం, పారిజాత,గణేష్ ,నారాయణ, విజయ లక్ష్మి,బాలరాజు, రామాదేవి, ప్రభ, శ్రీనివాస్, ఝాన్సి లక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

అదేవిధంగా తహసీల్దార్ కార్యాలయం వద్ద ప్రొఫెసర్ జయశంకర్‌కు నివాళులర్పించారు.ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి తహసీల్దార్ దామోదర్‌యాదవ్ నివాళులర్పించారు. జయశంకర్ గూర్చి ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయ అధికారులు ఉద్యోగులు సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

మోత్కూర్ : మోత్కూర్ పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ గుర్రం కవిత లక్ష్మీనరసింహారెడ్డి, కమిషనర్ శ్రీకాంత్, జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మెన్ బొల్లెపల్లి వెంకటయ్య, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

బేగంపేట మాజీ సర్పంచ్ మృతి

నవతెలంగాణ-రాజపేట



రాజాపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, రిటైర్డ్ వీఆర్వో ఇండ్ల సత్తయ్య వయస్సు (73) మంగళవారం మృతి చెందారు. ఇతను రాజాపేట , యాదగిరిగుట్ట మండలాల్లోని పలు గ్రామాలలో వీఆర్‌వోగా పదవుల చేసి ఎంతో మందికి సేవలందించారు.ఇతనికి 2010లో ఉత్తమ వీఆర్ఓ అవార్డు కూడా వచ్చింది.రిటైర్మెంట్ అయిన తరువాత 2013లో బేగంపేట గ్రామ సర్పంచ్‌గా ఎన్నికై గ్రామ ప్రజలకు ఎన్నో సేవలందించారు. ఇతని మృతి పట్ల గ్రామ ప్రజలు, ఇతర పార్టీ పెద్దలు సానుభూతి తెలియ జేశారు.ఇతని అంత్యక్రియలు స్వగ్రామం బేగంపేటలో జరగనున్నాయి.

చెట్లతోనే పచ్చదనం... స్వచ్ఛదనం లభిస్తుంది

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-రామన్నపేట

వివిగా మొక్కలను పెంచడం ద్వారా దీపుగా పెరిగిన ఆ చెట్లతో పచ్చదనం.. స్వచ్ఛదనం లభిస్తుందని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో కప్రస్థానంలో మొక్కలు నాటారు. మండల పరిషత్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 46 కల్యాణలక్ష్మి చెక్కులను లబ్దిదారులకు అందజేశారు.అఈ కార్యక్రమంలో తహసీల్దార్ లాల్ బహదూర్, ఎంపీడీవో భూక్యానాయక్, పీఏసీఎస్ చైర్మెన్ నంద్యాల భిక్షంరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, నాయకులు గంగుల వెంకటరాజారెడ్డి, పున్నజగన్మోహన్, జినుకల ప్రభాకర్, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, గుత్తా నర్సింహారెడ్డి, గోదాసు శిరీష పృథ్వీరాజ్, మాడూరి జ్యోతి రామచంద్రరావు, బత్తుల కృష్ణగౌడ్, పట్టణ అధ్యక్షులు మహమ్మద్ జమీరోద్దీన్, ఎండి అక్రమ్, తాళ్లపల్లి సత్తిరెడ్డి, పోలు వెంకటరెడ్డి, రామిణి రమేష్, బషీర్ బేగ్, బొక్క పురుషోత్తంరెడ్డి, బత్తుల నవీన్‌కుమార్, పెద్దులు, కడారి సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి కలెక్టరేట్ : భువనగిరి మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామంలోపచ్చదనం పచ్చదనం కార్యక్రమం నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఏరువాక కేంద్ర కోఆర్డినేటర్ డాక్టర్ అనిల్‌కుమార్, తహసీల్దార్ అంజిరెడ్డి హాజరై, మాట్లాడారు. గ్రామస్తులు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, తమ పరిసరాలలో మురుగు నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త పడాలన్నారు.అనంతరం అంగన్వాడీ సబ్ సెంటర్ ఆవరణలో మొక్కల్ని నాటారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్త కే.మమత, పంచాయతీ కార్యదర్శి కృష్ణయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ కుమార్, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు అలివేలు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లిలో..

రాజపేట: మండలం నరసాపురం గ్రామాన్ని డీఎల్‌పీఓ శ్రీకాంత్‌రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. నర్సాపూర్ గ్రామంలో డీఎల్‌పీఓ శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీఓ కిషన్, పంచాయతీ కార్యదర్శి, ర్యాలీ నిర్వహించి, మొక్కలు నాటి గ్రామంలో పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. తదనంతరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్వచ్ఛతను పచ్చదనంపై అవగాహనా కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

భూదాన్‌పోచంపల్లి : మొక్కలను పెంచి వాతావరణ సమతుల్యాన్ని కాపాడి ప్రజల క్షేమం కోసం స్వచ్ఛదనం. పచ్చదనంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని రాష్ట్రగ్రామపంచాయతీ ప్రిన్సిపాల్ సెక్రెటరీ లోకేష్‌కుమార్ అన్నారు.పోచంపల్లి పట్టణ కేంద్రంలో వివిధ శాఖల అధికారులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి అడిషనల్ కలెక్టర్ గంగాధర్,జెడ్పీ సీఈవో శోభారాణి, డీపీఓ సునంధ, డీఆర్డీఓ కృష్ణన్, ప్రతాప్‌నాయక్, ఎంపీడీవో దాపర్తి భాస్కర్,తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి, రామానందతీర్థ యూనివర్సిటీ డైరెక్టర్ లక్ష్మీ, ఆర్ఐ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.**ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన యాదాద్రి అడిషనల్ కలెక్టర్**

పోచంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అడిషనల్ కలెక్టర్ గంగాధర్ ఆసుపత్రి సందర్శించి. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.గ్రామంలో జ్వరాల సర్వే చేయాలని వాతావరణ మార్పులను గమనిస్తూ తగిన పరిశుభ్రత పాటిస్తూ ఉండాలన్నారు.ఆస్పత్రి పరిసరాలు,ఇక్కడ అందుతున్న వైద్య సేవల గురించి డాక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్, ఎంపీడీఓ, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.



రామన్నపేటలో..

మృతురాలి కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేత

నవతెలంగాణ-మోత్కూర్

మున్సిపల్ కేంద్రంలోని గాంధీనగర్ కాలనీకి చెందిన దేశపాక బాలమ్మ అనారోగ్య కారణాంతో మృతి చెందడంతో మంగళవారం జిల్లా రెడ్ క్రాస్ జిల్లాచేర్మెన్ డాక్టర్ జీ లక్ష్మీనరసింహారెడ్డి,కాంగ్రెస్ మండలమాజీ అధ్యక్షులు మెంటనాగేష్, బాలమ్మ కుటుంబాన్ని పరామర్శించి అనంతరం వారి కుటుం బానికి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో 12వ వార్డు కాంగ్రెస్ అధ్యక్షులు మెంట నరసింహ, కూరెల్ల శ్రీరాములు, మెంట శ్రీశైలం, మేడినవీన్, మేడివినయ్, మెంటల్ నరసింహ పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి

గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో దామరచర్ల ఎంపీడీవోకు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ బైరం దయానంద్ మాట్లాడుతూ ఈనెల 8న రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు ఉద్యోగులు నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. దీనికి అన్ని రంగాలలో పనిచేసే కార్మికులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. సిబ్బందిని పర్మనెంట్ చేసి కనీస వేతనం అమలు చేయాలని కోరారు .బిల్ కలెక్టర్లకు సహాయ కార్యదర్శిగా నియమించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. ప్రభుత్వమే వేతనాలకు గ్రాండ్ కేటాయించాలని పిఆర్సి లో అర్హులను గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు వాడపల్లి శ్రీరాములు ,మండల గ్రామ పంచాయతీ వర్కర్స్ కార్యదర్శి జైరుద్దీన పాల్గొన్నారు.

ముత్యాలమ్మ తల్లి దేవాలయ కమిటీ చైర్మెన్‌గా యోగానందం



- 15న ముత్యాలమ్మ బోనాల పండుగ

నవతెలంగాణ-నకిరేకల్

ముత్యాలమ్మ తల్లి దేవాలయ కమిటీ చైర్మెన్‌గా నకిరేకల్ పట్టణానికి చెందిన గంగాధర యోగానందం ఎన్నికయ్యారు. మంగళవారం స్థానిక మునిసిపల్ కార్యాలయ ఆవరణలో ముత్యాలమ్మ బోనాల పండుగ నిర్వహించుటకు మునిసిపల్ పాలకవర్గం, పట్టణ వివిధ కుల సంఘాల పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బోనాల పండుగ నిర్వహణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఈ నెల 15న బోనాల పండుగను నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో మునిసిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ మురారిశెట్టి ఉమారాణి, మునిసిపల్ కమిషనర్ బాలయ్య, కౌన్సిలర్లు, వివిధ కుల సంఘాల పెద్దలు పాల్గొన్నారు.

డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్‌ను ఆమోదించి పనులు పూర్తి చేయాలి

- 9న సదస్సును జయప్రదం చేయండి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-చండూరు

నల్లగొండ జిల్లాలో దుర్భిక్షనికి గురయ్యే మునుగోడు, దేవరకొండ ప్రాంతాలకు సాగునీరు ఇవ్వడంలో పాలక పార్టీలు తీవ్ర నిర్లక్ష్యం చేశాయని ప్రాజెక్టుల డీపీఆర్ ను ఆమోదించి నిధులు కేటాయించి పనులు పూర్తి చేయాలని కోరుతూ ఈ నెల 9న నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగే సదస్సు కు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళ వారం గట్టుప్పల మండల కమిటీ సమావేశంలో ఆచ్చిన శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అత్యధిక ఫ్లోరిన్ ఈ ప్రాంతంలోనే ఉన్నదని దీనివల్ల ప్రజల తీవ్రమైన అనారోగ్యాన్ని గురవుతున్నారన్నారు. సాగునీరు లేకపోవడం వలన భూములు బీడులుగా మారాయని తెలిపారు. కూలీలు,ప్రజలు గ్రామాలకు గ్రామాలు వలసలు పోయే పరిస్థితి దాపురించిందని అన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

కేసీఆర్ ప్రభుత్వం పదేండ్లు అధికారంలో కొనసాగినా ఫ్లోరిన్ బాధితుల గురించి ఉపన్యాసాలు ఇచ్చినప్పటికీ తాగునీరు, సాగునీరు అందించడానికి అవసరమైన డిండి ఎత్తిపోతల పథకాన్ని డీపీఆర్ ఆమోదించకపోవడం చాలా అన్యాయమన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు జీవోఎంఎస్ నెంబర్ 105 ద్వారా డీపీఆర్ ను ఆమోదించారని కానీ 107 జీవో ద్వారా డిండి ఎతిపోతుల పథకం డీపీఆర్ ను ఆమోదించలేదని తెలిపారు. మునుగోడు,దేవరకొండ నియోజకవర్గం ప్రజలకు తీరని అన్యాయం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు గడిచినప్పటికీ డిండి ప్రాజెక్టు విషయంలో దృష్టి సారించలేదని ప్రభుత్వం ఇప్పటికైనా వెంటనే డిపిఆర్ ను ఆమోదించి తగినన్ని నిధులు విడుదల చేసి ప్రాజెక్టులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు పూర్తి కోసంసీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఇటీవల సిపిఎం ఆధ్వర్యంలో ప్రాజెక్టుల పరిశీలన చేసినట్టు తెలిపారు.అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ప్రాజెక్టుల మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి కలిసి వినతి పత్రం అందించినట్లు పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుల పూర్తి కి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం, జిల్లా కమిటీ సభ్యులు చాపల మారయ్య,గట్టుప్పల్ మండల కార్యదర్శి కర్నటి మల్లేష్ , బొట్టు శివకుమార్ , వల్లూరు శ్రీశైలం, కృష్ణ,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శికి విరాళాలు అందజేత

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



మండలంలోని పుట్టపాక, నారాయణపురం, కొత్తగూడెం, పాల్వంచ, అల్లందేవి చెరువు సీపీఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో కేరళ వరద బాధితుల సహాయార్థం సేకరించిన విరాళాలు మంగళవారం సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్‌కు అ పార్టీ నాయకులు అందజేశారు.పుట్టపాక గ్రామశాఖ ఆధ్వర్యంలో రెండు రోజులుగా రెండు దళాలుగా ఏర్పాటై సేకరించిన రూ.19230లు, నారాయణపురం గ్రామంలో రూ.10.వేలు,కొత్తగూడెం గ్రామ శాఖ ఆధ్వర్యంలో రూ.5020, అల్లందేవి చెరువు గ్రామ శాఖ ఆధ్వర్యంలో సేకరించిన రూ.4700లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్‌కు అందజేశారు.మేము సేకరించిన నిధులను మీ ద్వారా కేరళ వరద బాధితులకు అందజేయాలని ఆ పార్టీ నాయకులు,కార్యకర్తలు జహంగీర్‌ను కోరారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు జి. శ్రీనివాసచారి, మండల కార్యదర్శి దోడ యాదిరెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు గడ్డంవెంకటేష్, నాయకులు దంతగోని పెద్దులు, చింతకాయల నరసింహ, రాచకొండ కృష్ణ,పిట్టరాములు,నాయకులు అయితరాజు గాలయ్య,వర్కాల చంద్రశేఖర్, కేశిరెడ్డి యాదవరెడ్డి,కొంగరి మారయ్య,కొత్త శ్రీకాంత్,పంకర్ల యాదయ్య,రావిరాల మల్లేష్, శివశట్టిలాలయ, జనగాల నర్సింహ, బోయిన మల్లేష్, గాజుల కృష్ణ, గాజుల అంజయ్య, గాజుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



జాతీయ విపత్తుగా ప్రకటించి కేంద్రం సహాయం చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల


నవతెలంగాణ-నకిరేకల్

కేరళ రాష్ట్రం వయనాడులో కొండ చేరియలు కూలి వరదలలో మరణించిన సంఘటన జాతీయ విపత్తుగా ప్రకటించి కేంద్రం సహాయం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందాల ప్రమీల కోరారు. మంగళవారం ఆ పార్టీ కేంద్ర కమిటీ పిలుపుమేరకు నకిరేకల్ పట్టణంలో కేరళ వయనాడు బాధితుల సహాయార్థం విరాళాల సేకరణ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుమారు 350 మంది మరణించడం, వేలాదిమంది క్షతగాత్రులు కావడం విచారకరమన్నారు. క్షతగాత్రులను రక్షించడానికి రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర బలగాలు కృషి చేస్తున్నాయన్నారు. ప్రాణ నష్టం, ఆస్తి నష్టం సర్వం కోల్పోయిన ఆ కుటుంబాలను మానవత్వం కలిగిన ప్రతి వ్యక్తి ఆదుకోవలసిందన్నారు. .ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్, టౌన్ కార్యదర్శి వంటేపాక వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య, టౌన్ కమిటీ సభ్యుడు సాకుంట్ల నరసింహ, చెన్నబోయిన నాగమణి, బహు రోజు ఇందిరా, ఒంటెపాక కృష్ణ, గింజల లక్ష్మి, గురుజ, స్వరూప, గుడుగుండ్ల బుచ్చి రాములు పాల్గొన్నారు.

డీపీఓకు సమ్మె నోటీస్ అందజేత

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

ఈనెల 8వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా జరిగే సమ్మె సందర్భంగా ముందస్తుగా డీపీఓ సునంధకు సమ్మె నోటీస్ అందజేశారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైల గణపతిరెడ్డి, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నదన్నారు.వెంటనే గ్రామ పంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు, గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, కనీస వేతనాలు చెల్లించాలని, వేతనాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని కోరారు.జీవో 60 ప్రకారంగా వేతనాలు చెల్లించాలని , కారోబార్, బిల్ కలెక్టర్లను సహకారసంఘం నియమించాలని, జీవో నెంబర్ 51 సవరించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, పాత కేటగిరీల పద్ధతిలోనే యథావిధిగా కొనసాగించాలని కోరారు. 2011 జనాభా ప్రతిపాకారంగానే ప్రస్తుత జనాభా అవసరాల ప్రాతిపదిక ప్రస్తుతం పని చేస్తున్న కార్మికులందరికీ వేతనాలు పెంచాలని, గ్రామపంచాయతీ సిబ్బందికి పీఎఫ్ఐ ప్రమాద భీమా గ్యాస్ రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలని, వయస్సు మీరిందన్న సాకుతో కార్మికులను మార్చితే ఆ కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 8వ తేదీన జరిగే సమ్మెను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మహిళా రాష్ట్ర కన్వీనర్ పొట్ట యాదమ్మ, జిల్లాఅధ్యక్షులు బండెల భిక్షం, జిల్లా కార్యదర్శి గడ్డం ఈశ్వర్ , ఐలయ్య, కిష్టయ్య పాల్గొన్నారు.



అభివృద్ధి విషయంలో రాజీ పడేదే లేదు

- ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

నవతెలంగాణ-చండూరు

మునుగోడు నియోజకవర్గ ప్రాంత అభివృద్ధి విషయంలో రాజీ పడేది లేదని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపల్ పట్టణంలో పలుచోట్ల అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణం అభివృద్ధి విషయంలోనూ అందరు భాగస్వామిగా కావాలన్నారు. రానున్న రోజుల్లో చండూరు పట్టణాన్ని అద్దం లా చూడబోతున్నారన్నారు. రాజీనామాతో ఉప ఎన్నికల్లో రూ. 570 కోట నిధులు మంజూరుఅయ్యాయి అన్నారు. ఆ ధర్మ యుద్ధంలో అప్పుడు ఎమ్మెల్యేగా ఓడిపోయినప్పటికీ ఇటీవల ఎన్నికల్లో ధర్మం గెలిచిందన్నారు. ఎప్పటికైనా న్యాయం గెలుస్తుందన్నారు. అంతకుముందు అమృత్ పథకంలో భాగంగా స్థానిక జెడ్పిటిసి హై స్కూల్లో వాటర్ ట్యాంక్, పైపులైన్లకు శంకుస్థాపన చేశారు. చౌరస్తాలో తెలంగాణ యుద్ధ నౌక గద్దర్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆ చిత్రపటానికి పూలమాలవిసి నివాళులర్పించారు. ప్రొఫెసర్ జయశంకర్ జయం సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. స్వచ్ఛ ధనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొని పిచ్చి మొక్కలు తీసివేశారు. అనంతరం బంగారు గడ్డ గ్రామంలో చెట్లు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, వైస్ చైర్ పర్సన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్,డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి , కమిషనర్ భాస్కర్ రెడ్డి, మండల అధ్యక్షులు కోరిమి ఓంకారం, పట్టణ అధ్యక్షులు అనంతల చంద్రశేఖర్ గౌడ్, డాక్టర్ కోడి శ్రీనివాసులు, పల్లె వెంకన్న,కావలి ఆంజనేయులు, నల్లగంటి మల్లేష్ , గండూరి జనార్ధన్ ,మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు, భూతరాజు దశరథ్, నేర్లకంటి రవికుమార్ ,కేఎస్ఆర్ ప్రాజెక్టు ప్రతినిధులు ప్రవీణ్ రెడ్డి, నాగరాజు, రమేష్ గౌడ్ వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



గ్రామాలభివృద్ధికి అందరూ తోడ్పడాలి

- ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆకస్మికసందర్శన
- కలెక్టర్ హనుమంత్ కే.జెండగే

నవతెలంగాణ-గుండాల

స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాలలో పాల్గొని గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని కలెక్టర్ హనుమంత్ కే.జెండగే అన్నారు.మంగళవారం ఆయన మండలంలోని మాసాన్‌పల్లి ప్రాథమిక పాఠశాలను సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా నిర్వహించిన మంచినీటి నల్లాల మరమ్మతులు,వాష్‌రూమ్ రిపేర్లు,కిచెన్ ప్లాస్టరింగ్ పనులను పరిశీలించారు.విద్యార్థులకు వడ్డించిన మధ్యాహ్న భోజనం పరిశీలించారు.4 వ తరగతి విద్యార్థులతో గణితశాస్త్రం లెక్కలు చేయించి సంతృప్తి వ్యక్తం చేశారు.గ్రామనర్సరీని పరిశీలించి మొక్కల షిఫ్టింగ్ గ్రేడింగ్,వచ్చే సంవత్సరానికి కన్వర్షన్ కోసం సిద్ధం చేయాలని సూచించారు.ఈసందర్భంగా గ్రామంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు.గ్రామంలో ఉన్న 3 మంచినీటి ట్యాంకులను క్లోరినేషన్ చేసిన వివరాలను అడిగి తెలుసు కున్నారు.గ్రామాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని కోరారు.ఈకార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి గూడ వెంక టేశ్వర్లు,తహసీల్దార్ జల కుమారి,ఆర్డబ్ల్యూ అసిస్టెంట్ ఇంజనీర్ ఆనంద్,ఇన్‌చార్జి ఎంపీఓ ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.



ఎడమ కాలువపరిధిలో ఉన్న చెరువులు, కుంటలు నింపాలి



నవతెలంగాణ-మిర్యాలగూడ

ఎడమకాల పరిధిలో ఉన్న చెరువులు, కుంటలు వెంటనే సాగర్ నీటితో నింపాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ నల్గొండ,సూర్యాపేట జిల్లాల పరిధిలో సుమారు 4 వేల చెరువులు వున్నాయని, ఇందులో కేవలం కొన్ని చెరువులే అలుగు పోస్తున్నాయని తెలిపారు. గత రెండేళ్లలో తీవ్ర వర్షాభావం కారణంగా చెరువులు కుంటలు కాలువలు పూర్తిగా ఎండిపోయాయని చెప్పారు భూగర్భ జలాలు అడుగంటిపోయాయని తెలిపారు. దాని ఫలితంగా సుమారు రెండున్నర లక్షల ఎకరాల ఆయకట్టు ప్రస్తుతం బీడుగా మారిందన్నారు. ప్రస్తుతం సాగర్ కు వరద నీరు పోటెత్తుతుందని వచ్చిన నీటిని దిగువకు వదులుతున్నారని నీరు వృథా కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా ఎడమ కాలు గరిష్ఠ ప్రవాహ సామర్థ్యం 11వేల క్యూసెక్కులు కాగా కేవలం 4613 క్యూసెక్కులు మాత్రమే వదులుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దాని ఫలితంగా ఎడమ కాలు పరిధిలో ఉన్న చెరువులు కుంటలు నిండే పరిస్థితి లేదని తెలిపారు. ఎడమకాలపై పర్యవేక్షణ లేకపోవడం, నిధుల కొరత కారణంగా సాగర్ జలాశయానికి భారీగా వరద నీరు వస్తున్న దాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా సాగర్ జలాలు వృధా కాకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని, చెరువులు కుంటలు నిండే విధంగా నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాగిరెడ్డి మంగారెడ్డి, సిఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, భావండ్ల పాండు, నాయకులు వాడపల్లి రమేష్, శివరాజు ,తదితరులు పాల్గొన్నారు.

జాతీయ విపత్తుగా ప్రకటించి కేంద్రం సహాయం చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాషం
- వయనాడు వరద బాధితుల విరాళాల సేకరణ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



కేరళ రాష్ట్రం వయనాడులో కొండ చేరియలు కూలి వరదలలో మరణించిన సంఘటన జాతీయ విపత్తుగా ప్రకటించి కేంద్రం సహాయం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం,పట్టణ కార్యదర్శి ఎండి. సలీం కోరారు. మంగళవారం ఆ పార్టీ కేంద్ర కమిటీ పిలుపుమేరకు నల్గొండ పట్టణంలో కేరళ వయనాడు బాధితుల సహాయార్థం విరాళాల సేకరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 350 మంది మరణించడం వేలాదిమంది క్షతగాత్రులు కావడం విచారకరమని అన్నారు. క్షతగాత్రులను రక్షించడానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర బలగాలు కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు. ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, సర్వం కోల్పోయిన ఆ కుటుంబాలను ఆదుకోవాల్సిన మానవత్వం కలిగిన ప్రతి వ్యక్తిపై ఉందని అన్నారు. నల్గొండ పట్టణంలో అనేకమంది మానవత్వంతో విరాళాలు అందించిన వారందరికీ సిపిఎం పార్టీ తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కుంభం కృష్ణారెడ్డి, అద్దంకి నరసింహ, పట్టణ కమిటీ సభ్యులు దండెంపల్లి సరోజ, ఉట్కూరు మధుసూదన్ రెడ్డి, భూతం అరుణ, తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్‌లో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటుచేయాలి

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్‌లో సీనియర్ సివిల్ జడ్జి కోర్టును ఏర్పాటుచేయాలని, జీఓ 50ని రద్దుచేయాలని కోర్టు ముందు న్యాయవాదులు నిర్వహిస్తున్న ధర్నా మంగళవారం 15వ రోజుకు చేరింది. బార్ అసోసియేషన్‌లో ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జనగాం బార్ అసోసియేషన్ న్యాయవాదుల మీద పోలీసు అధికారులు చేసిన దాడిని ఖండిస్తూ నిరసన తెలిపారు. అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడారు. 15 రోజులుగా కోర్టు ముందు శాంతి యుతంగా ధర్నా నిర్వహి స్తున్నామని తెలిపారు. అధికారులు తక్షణమే స్పందించి చౌటుప్పల్‌లో సీనియర్ సివిల్ జడ్జి కోర్టును ఏర్పాటుచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు తాడూరి పరమేశ్, సహాయకార్యదర్శి జెల్లా రమేశ్, కోశాధికారి పి.మహిపాల్‌రెడ్డి, సభ్యులు జక్కర్తి శేఖర్, సీనియర్ న్యాయవాదులు ముత్యాల సత్తిరెడ్డి, బాల్యం వెంకటాచలపతి, కానుగు వెంకటయ్య, బడుగు శ్రీకాంత్, ఎమ్‌డి.ఖయ్యూమ్ పాషా, పాల పరమేశ్, రవీందర్, శ్రీశైలం, రాఘవేందర్, భరత్ పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-నకిరేకల్

కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు, కాంగ్రెస్‌లో చేరుతున్నారని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు మంగళవారం పట్టణంలోని పన్నాల గూడెం క్యాంపు కార్యాలయంలో చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డుకు చెందిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్‌లో వేముల వీరేశం సమక్షంలో చేరారు. పార్టీలో చేరిన కల్లూర నర్సిరెడ్డి, పాశం నవీన్ రెడి, జగన్, నరేశ్, శేఖర్, శ్రీనివాస్ రెడ్డి, జాని, రమేష్, వినోద్, సన్ని, యసీన్ కు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి తోపాటు స్థానిక నాయకులు ఉన్నారు.

వయనాడ్ వరద బాధితులకు అండగా విరాళాల సేకరణ

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్



కేరళ రాష్ట్రం వయనాడ్ ప్రాంతంలోని వరద బాధితుల అండగా ఉందామని, అన్ని విధాలుగా సహకారం అందించి ఆదుకుందామని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు.వరద బాధితుల సహాయార్థం సిపిఎం భువనగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం భువనగిరి పట్టణంలోని మండలానికి సంబంధించిన వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో విరాళాలు సేకరించారు.ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ ప్రకృతివైపరీత్యంతో కొండ చర్యలు విరిగిపడి వాగులు వంకలతో కేరళ రాష్ట్రంలోని వయనాడ్ ప్రాంతంలో వందలాది మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, వేలాదిమంది గాయాలపాలై క్షతగాత్రులుగా సర్వం కోల్పోయి అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు.వారందర్ని మానవతాదృక్పథంతో ఆదుకోవడానికి ప్రజలు రాజకీయాలకతీతంగా ముందుకొచ్చి అన్ని విధాలా సహకారం అందించాలని కోరారు.వివిధ ప్రభుత్వ ఆఫీసులలో సహకారం అందించిన ఉద్యోగస్తులకు, అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం భువనగిరి మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ్మ పీఎస్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, కొండా అశోక్, మండల కమిటీ సభ్యులు సిలువేరు ఎల్లయ్య, చీమలకొండూరు శాఖ కార్యదర్శి బోడ ఆంజనేయులు పాల్గొన్నారు.

ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని వినతి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

ప్రయివేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రయివేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ ఫెడరేషన్ (టిపిఈటిఎఫ్) జిల్లా అధ్యక్షులు తోట శ్రవణ్ కుమార్ అన్నారు. మండల యూనియన్ జనరల్ బాడీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రతి ఒక్క ఎలక్ట్రీషన్ లేబర్ కార్డు తీసుకొని ప్రభుత్వ కార్మిక సంక్షేమ శాఖ ద్వారా అందే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎలక్ట్రీషన్ సభ్యులకు లేబర్ కార్డులు అందజేశారు. అనంతరం మండల ఇంచార్జి తహశీల్దార్ ధరావత్ లాలుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ ఎలక్ట్రికల్ కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు మొలుగూరి నాగేంద్రబాబు, మండాది నాగరాజు, పొట్టబత్తిని జానయ్య, బ్రహ్మచారి,రాంబాబు, సంపత్, వెంకన్న, రహీం, ఉపేందర్, భార్గవ్, ప్రవీణ్, ముత్తు, వినోద్ పాల్గొన్నారు.

'శిశువుల సంపూర్ణ ఆరోగ్యానికి కృషి'

నవతెలంగాణ-హుజూర్‌నగర్



శిశువుల సంపూర్ణ ఆరోగ్యానికి అంగన్వాడీ కేంద్రాలు కృషి చేస్తున్నాయని సీడీపీఓ వెంకటలక్ష్మి అన్నారు మంగళవారం పట్టణ పరిధిలోని 25వ వార్డులో రెండవ అంగన్వాడీ కేంద్రంలో పిల్లలు తల్లులు బరువులు పెరగడం తగ్గడానికి గల కారణాలను తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ సోమమ్మ గౌస్ బేగం సరళ కుమారి మాలతి సావిత్రి వరలక్ష్మి సహజ దాబేగం తదితరులు పాల్గొన్నారు


ఆశావర్కర్ కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నాగారం

మండల పరిధిలోని మామిడిపల్లి గ్రామానికి ఆశా వర్కర్‌గా పనిచేస్తున్న పేరాల మరియమ్మ గత కొద్ది రోజులుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుండగా.. విషయం తెలుసుకున్న తుంగతుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వేల్పుల రమేష్ వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5 వేలు ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అంబటి శ్రీను పేరాల సాగరు కుంభం సతీష్ మనీ లింగస్వామి మహేష్ మనోహర్ పాల్గొన్నారు.

జాతీయ జెండా నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-కోదాడరూరల్



పట్టణంలో ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న 100 అడుగుల జాతీయ జెండా నిర్మాణానికి వాసవి క్లబ్ అధ్యక్షులు వంగవీటి నాగరాజు వారి సోదరులతో కలిసి మంగళవారం వారి నివాసంలో పదివేల రూపాయల విరాళాన్ని ఆర్గనైజేషన్ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ స్టేట్ కోఆర్డినేటర్, జిల్లా అధ్యక్షులు గుండా మధుసూదన్, జగిని ప్రసాద్, వంగవీటి వెంకట గురుమూర్తి, వంగవీటి లోకేష్ పాల్గొన్నారు.

కార్యదర్శికి ఘనంగా సన్మానం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని చిన్న గారకుంట తండలో కార్యదర్శిగా పనిచేసిన బచ్చలకుర సతీష్ కుమార్ బదిలీపై గూడెపుకుంట తండకు వెళ్తున్న సందర్భంగా గ్రామంలోని పెద్దలు ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సతీష్‌తో తమకు ఉన్న అనుబంధాన్ని గ్రామ పెద్దలు, ఉద్యోగస్థులు, యువకులు, సిబ్బంది పంచుకున్నారు.

ప్రజాయుద్ధనౌక గద్దర్ వర్ధంతి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



మండలకేంద్రంలో ప్రజాయుద్ధనౌక గద్దర్ వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సంఘాల మండల అధ్యక్షులు మంచాల హిమాలీయన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సమ సమాజం కోసం తన కళ ద్వారా ప్రజలను మమేకం చేసి ప్రశ్నించే తత్వాన్ని ఈ సమాజానికి అందించిన గొప్ప కళాకారుడు గద్దరని కొనియాడారు.ఎందరో అమరుల త్యాగాలను గొంతెత్తి చాటిన అరుణ శిఖరం గడ్డి పోచలను గడ్డపారలుగా మలచి ఈ సమాజానికి అందించిన గొప్ప కళ కారుడు గద్దరన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారుడు ఉప్పల ఆంజనేయులు,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మందు గుల బాలకృష్ణ,గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి,అందే యాదయ్య యాదవ్, ఎర్రోళ్ల లింగస్వామి,మంచాల కృష్ణయ్య, మహేశ్వరం విఘ్నేశ్వర్,ఈసం యాదగిరి, కందాలఎల్లయ్య, కోడూరి బీరయ్య, ఈద బుగ్గ రాములు, సింగిల్‌విండో డైరెక్టర్ నీళ్ల జంగయ్య, ఎడ్ల రాములు, సూరపల్లి యాదయ్య, బద్దం శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించిన అడిషనల్ కలెక్టర్

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

పోచంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అడిషనల్ కలెక్టర్ గంగాధర్ ఆస్పత్రిని సందర్శించారు.ఈ సందర్భంగా వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యంగా ప్రతిరోజు గ్రామంలో జ్వరాల సర్వే చేయాలని వాతావరణ మార్పులను గమనిస్తూ తగిన పరిశుభ్రత పాటిస్తూ ఉండాలన్నారు.ఆరోగ్యంగా ఉండటానికి కావాల్సిన జాగ్రత్తలు తీసుకోమని ప్రజలకు తెలియజేయమని సిబ్బందిని కోరారు. సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని సమయపాలన పాటించాలని సూచించారు.ఈ సందర్భంగా ఆస్పత్రి పరిసరాలు, ఇక్కడ అందుతున్న వైద్య సేవల గురించి డాక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్, ఎంపీడీఓ, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
బుధవారం | ఆగస్టు 07, 2024 | www.navatelangana.com

సీఐటీయూలో చేరిన ఆశా వర్కర్లు




నవతెలంగాణ-మఠంపల్లి

మండల కేంద్రంలో పలువురు ఆశా వర్కర్లు మంగళవారం సీఐటీయూలో చేరారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీలం శీను మాట్లాడుతూ ఆశ వర్కర్ల సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా సిఐటియూ ఆధ్వర్యంలో అనేక ఆందోళన కార్యక్రమాలు చేపట్టామని, ఆశ వర్కర్ల సమస్యల పరిష్కరించే వరకు పోరాటం ఆగదన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ సయ్యద్. రన్ మియా, ఆశ వర్కర్లు మండల అధ్యక్ష, కార్యదర్శులు కే వినోద, ఎం.భవాని పాల్గొన్నారు.

గవర్నర్‌ను కలిసిన వేణుగోపాల్ రెడ్డి

నవతెలంగాణ-మఠంపల్లి



మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు మైండ్ పవర్‌లో ప్రపంచ రికార్డు గ్రహీత తాటికొండ వేణుగోపాల్ రెడ్డి మంగళవారం తెలంగాణ రాష్ట్ర నూతన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను రాజ్ భవన్‌లో కలిశారు. ఈ సందర్భంగా తాటికొండ వేణుగోపాల్ రెడ్డి, ప్రముఖ రచయిత జర్నలిస్ట్ విజయార్కె రాసిన నరేంద్ర మోదీ ప్రైడ్ ఆఫ్ ఇండియా పుస్తకాన్ని గవర్నర్‌కు అందజేశారు. దీనితోపాటు పీస్ ఆఫ్ మైండ్, ఒత్తిడిని జయించడం, తదితర వ్యక్తిత్వ వికాస పుస్తకాలు అందించారు. ఈ విషయమై వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గవర్నర్ రచయితల కృషిని అభినందించారని, సమాజహితాన్ని కోరుతూ మరిన్ని రచనలు చేయాలని సూచించారని తెలిపారు.

ప్రభుత్వాలు మారినా.. ఉపకార వేత(నా)లు తీరావా..?

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు

నవతెలంగాణ-నాగార్జున సాగర్

తెలంగాణ రాష్ట్రంలో ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్ మెంట్స్ తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు అన్నారు.నల్గొండ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్ అధ్యక్షత నాగార్జున సాగర్ యూత్ హాస్టల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడతూ గత ఆరేళ్ళ నుండి విద్యార్థులకు ఫీజులను చెల్లించడం లేదన్నారు.తెలంగాణ రాష్ట్రంలో సంవత్సరానికి 14 లక్షల మంది విద్యార్థులు స్కాలర్ షిప్స్ కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు. వీరికి సంవత్సరానికి 3000 వేల కోట్లు అవసరం అవుతాయి.కానీ 2019 నుండి ఇప్పటి వరకు బకాయిలు పేరుకుపోయాయన్నారు. .ప్రభుత్వం విద్యార్థులు ఆందోళనలు చేసినప్పుడు టోకెన్లు జారీ చేయడం తప్ప ట్రెజరీల నుండి ఒక్కరూపాయి కూడా నిధులు విడుదల చేయడం లేదన్నారు.. ప్రైవేట్ యాజమాన్యాలు



ఫీజులు రాలేదనే పేరుతో విద్యార్థులకు సర్టిఫికేట్స్ ఇవ్వడం లేదదన్నారు. ఉన్నత చదువులకు వెళ్లాలనే విద్యార్థులు తల్లిదండ్రులు సర్టిఫికెట్స్ కోసం వడ్డీలకు అప్పులు చేస్తున్న దుస్థితి రాష్ట్రంలో నెలకొందన్నారు.. తక్షణమే పెండింగ్ ఉపకార వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ మాట్లడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ హాస్టల్లో వుండే విద్యార్థులను నూతనంగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు. . విద్యార్థులకు అందించవలసిన నోట్ బుక్స్, బట్టలు దుప్పట్లు నేటి కి ఇవ్వకపోవడం తో సంక్షేమం కాస్త సం (క్షామం)గా మారిందన్నారు. రాష్ట్రంలో గురుకుల పాఠశాలు, కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల ఎస్సి,ఎస్టీ,బిసి సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం కలగానే మారిందన్నారు.సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించే వరకు పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు లక్ష్మి నారాయణ,నాగార్జునసాగర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జగదీష్,కోరె రమేష్,రమావత్ లక్ష్మణ్ నాయక్,బుడిగ వేంకటేష్, హర్షవర్ధన్,ముస్కు రవిందర్, జగన్ ,చందు, వీరన్న, ప్రసన్న సంపత్ , సన్ని, ఇద్దిరాములు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంట్లోనూ ఇంకుడు గుంతలు ఉండాలి



- మున్సిపల్ చైర్ పర్సన్ అన్నపూర్ణ

నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణంలోని ప్రతి ఇంట్లో తప్పనిసరిగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక 42, 41, 10, 44 వార్డులలో నిర్వహించిన తాగునీరు వర్షపు నీరు సంరక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ఇండ్లలో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. 10, 44 వార్డులలో ఇంకుడు గుంతలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్,కౌన్సిలర్లు అంగిరేకుల రాజశ్రీ నాగార్జున,ఎండి షఫీ ఉల్లా, కక్కిరేణి శ్రీనివాస్,మున్సిపల్ డి ఈ సత్య రావు, ఏఈ వరుణ్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, సతీష్,టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శశికుమార్, హెల్త్ అసిస్టెంట్ సురేష్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ సిహెచ్ శివప్రసాద్, వాటర్ సెక్షన్ సమ్మె, వార్డ్ ఆఫీసర్లు, వార్డు జవాన్లు వెంకన్న, వేణు, రఫీ, శానిటేషన్ సిబ్బంది, ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, వార్డు డెవలప్మెంట్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కళాశాల మంజూరుకు మంత్రి హామీ



నవతెలంగాణ-మునగాల

మండల కేంద్రంలో జూనియర్ కళాశాల మంజూరుకు మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చినట్లు సామాజిక కార్యకర్త గంధం సైదులు తెలిపారు. మంగళవారం మంత్రిని కలిసి వినతిపత్రం అందించినట్లు చెప్పారు. కాలేజీ ఏర్పాటుకు స్థల సేకరణ చేయాలని మంత్రి సూచించినట్లు తెలిపారు. 65వ జాతీయ రహదారిపై ఉన్న మునగాల మండలానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల లేకపోవటం బాధాకరమన్నారు. జూనియర్ కాలేజీ లేని కారణంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన విద్యార్థులు కోదాడ, సూర్యాపేట, నడిగూడెం వెళ్ళుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. సమస్యను సానుకూలంగా విన్న మంత్రి తక్షణమే జూనియర్ కళాశాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామ నుంచి హామీ ఇచ్చారని తెలిపారు.

'సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి'

నవతెలంగాణ-పెన్ పహాడ్



సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీఓ సంజీవ్ అన్నారు. మండల పరిధిలో దుపహాడ్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని మంగళవారం ఆయన పాల్గొని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైనేజీలు, వీధులలో ఉన్న పిచ్చి మొక్కలు, ప్రాథమిక పాఠశాలల్లో, వాటర్ ట్యాంకులు బీజింగ్ పౌడర్ తో శుభ్రం చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో రవి, సూపరిటెడ్ బాణాల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి స్వప్న, విఓఏలు కె శ్రీనివాస్, మధుసూదన్, పంచాయతీ సిబ్బంది గుగ్గిళ్ళ ఏడుకొండలు, నన్నెపంగ కిరణ్, మాతంగి సైదులు, రవి పాల్గొన్నారు.

8నెలల పాలన చూస్తుంటే చనిపోవాలని కోరుకునేవారు

- ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు
- ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా సీఎం విదేశీ పర్యటనలు
- కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ ఫైర్

నవ తెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



ఆచార్య జయశంకర్ తేలంగాణ సిద్ధాంతకర్తగా కేసీఆర్ కు చేదోడుగా ఉంటూ ఉద్యమానికి స్ఫూర్తి కలిగించారని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ పేర్కొన్నారు. ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా మంగళవారం జయశంకర్ జయంతి సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయ సమీపంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డితో కలిసి జయశంకర్ గ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆచార్య జయశంకర్‌తెలంగాణ వచ్చే వరకు జీవించి ఉంటే ఈ 10 సంవత్సరాల తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని చూసి సంతోషించే వారు.అదేవిధంగా కాంగ్రెస్ ఎనిమిది నెలల పాలనలో రాష్ట్రంలో జరుగుతున్న ఆక్రందనలు చూసి చనిపోవాలని కోరుకునే వారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎనిమిది నెలలు గా అరాచక పాలన చేస్తుందని ఫైర్ అయ్యారు. ప్రశ్నించిన వారిని అక్రమ కేసులతో ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. ప్రజల కిచ్చిన వాగ్దానాలు నెరవేర్చకుండా ముఖ్య మంత్రి విదేశీ పర్యటనలు చేస్తున్నారని ఎద్దేవా చేసారు. ఆచార్య జయశంకర్ వారసులుగా, కేసీఆర్ సైనికులుగా ప్రజల పక్షాన అహర్నిశలు శ్రమిస్తూ, ప్రజలకి అందుబాటులో ఉంటూ తెలంగాణ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా కలిసికట్టుగా ప్రయాణం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి నిరంజన్ వలి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, చీర పంకజ్ యాదవ్,మాజీ ఆర్వో మాలే శరణ్యారెడ్డి.. జిల్లాగ్రంధాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రెగట్టే మల్లిఖార్జున రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి,మాజీ ఎంపీపీ కరీం పాషా, మాజీ జడ్పీటీసీ తండు సైదులు గౌడ్, సీనియర్ నాయకులు సింగం రామ్మోహన్, బక్క పిచ్చయ్య, కాంచనపల్లి రవీందర్ రావు,న్యాయవాది గోకికర్ జవహర్,పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్,సింగం లక్ష్మీ, తిప్పర్తి కనగల్ మండల పార్టీ అధ్యక్షులు పల్ రెడ్డి రవీందర్ రెడ్డి, అయితగోని యాదయ్య, కౌన్సిలర్ మారగోని గణేష్, కో ఆప్షన్ సభ్యులు, జమాల్ ఖాద్రి, కొండూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదులపై వరుస దాడులు ఆందోళనకరం


- కోదాడలో విధులు బహిష్కరించిన న్యాయవాదులు

నవతెలంగాణ-కోదాడరూరల్



న్యాయవాదులపై వరుసగా దాడులు జరగడం ఆందోళనను కలిగిస్తున్నాయని బార్ అసోసియేషన్ నాయకులు పేర్కొన్నారు. మంగళవారం కోర్టు ఆవరణలో జనగామలో న్యాయవాది వృత్తిలో ఉన్న దంపతులపై పోలీసులు అకారణంగా చేయిచేసుకొని దురుసుగా ప్రవర్తించడాన్ని తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర బార్ అసోసియేషన్ ఫెడరేషన్ ఇచ్చిన పిలుపుమేరకు పట్టణంలోని కోర్టు ఆవరణలో న్యాయవాదులు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. వెంటనే బాధ్యులైన సిఐ, ఎస్ఐని సస్పెండ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల రామిరెడ్డి, బార్ అసోసియేషన్ సభ్యులు కోడూరు వెంకటేశ్వరరావు, దొడ్డ శ్రీధర్, హేమలత, ధనలక్ష్మి, నాగుల్ పాషా, సీనియర్ న్యాయవాదులు వి రంగారావు, వీరభద్రం, అబ్దుల్ రహీం, గోవర్ధన్, యశ్వంత్, రామారావు, నయీమ్, సుల్తాన్, నాగరాజు, జాన్ పాషా, మహమ్మద్ రియాజ్, కంచర్ల శరత్ పాల్గొన్నారు.

నేరడ గ్రామంలో ఇద్దరు విద్యార్థులకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ ఉద్యోగాలు

నవతెలంగాణ -చిట్యాల

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ పోటి పరీక్షలలో మండలంలోనినేరేడ గ్రామానికి చెందిన చెరుపల్లి శ్రీమన్నారాయణ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా , అదే గ్రామానికి చెందిన మరో విద్యార్థి మిరియాల సాయి కృష్ణ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా ఉద్యోగం సాధించారు. గత సంవత్సరం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన పాలిటెక్నిక్ లెక్చరర్ కు సంబంధించిన ఉద్యోగానికి పరీక్ష నిర్వహించగా స్టేట్ లో 37వ ర్యాంక్ సాధించి పాలిటెక్నిక్ కళాశాల లెక్చరర్ గా రెండు ఉద్యోగాలు ఎంపికయ్యారు. పేద కుటుంబం నుంచి వచ్చి పట్టుదలతో కష్టపడి విద్యను అభ్యసించి ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ ఈరోజు ఈ స్థాయికి చేస్తున్నారు రావడం గ్రామస్తులు తల్లిదండ్రులు వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో ఇంకా అత్యున్నతమైనటువంటి శిఖరాలు అధిరోహించాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు. తల్లిదండ్రులు చెరుపల్లి గోవర్ధన్ కృష్ణవేణి, మిర్యాల వెంకటేశం పద్మ ఉద్యోగాలు సాధించడం ద్వారా ఆనందాన్ని వ్యక్తం చేశారు.

11న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలు

నవతెలంగాణ-చిలుకూరు

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను ఈ నెల 11న హైదరాబాదులోని రవీంద్రభారతిలో జై గౌడ ఉద్యమం ఆధ్వర్యంలో జరుగుతాయని జై గౌడ సంఘం ఉపాధ్యాయ రాష్ట్ర అధ్యక్షులు సురగాని లింగయ్య గౌడ్ తెలిపారు. మంగళవారం మండలంలోని బేతవోలు గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాల పోస్టర్‌ను విడుదల చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బేతవోల్ గ్రామ మాజీ సర్పంచ్ వట్టికూటి చంద్రకళ నాగయ్య, మాజీ ఎంపీటీసీ సైదా బాబు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన

నవతెలంగాణ - నాంపల్లి

స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంగళవారం మండల కేంద్రంలో పారిశుద్ధ కార్యక్రమాలను పరిశీలించారు. అదేవిధంగా జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయని చెక్కులను అందజేసి మాట్లాడారు. నూతన రేషన్ షాపును ప్రారంభించారు. ముష్టిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన 33/11 కేవి సబ్ స్టేషన్ ను, రేఖీయ తండా గ్రామపంచాయతీలో నూతన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించారు. తిరుమలగిరి - మల్లపు రాజు పిడబ్ల్యు రోడ్డు నుండి చిట్టెంపహాడ్ వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన, చిట్టెంపహాడ్ నుండి దామెర వరకు బీటీ రోడ్డు రెన్యువల్ కు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఎలుగోటి వెంకటేశ్వర రెడ్డి, పంచాయతీ రాజ్ డీఈ నర్సింహారెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మేరి స్వర్ణకుమారి, తహసీల్దార్ గుగులోతు దేవ సింగ్, ఎంపీఓ ఝాన్సీ, ఎలక్ట్రిసిటీ ఎస్ ఈ ఆర్.చంద్రమోహన్, డీఈ విద్యాసాగర్, డీఈ కన్స్ట్రక్షన్ సుధీర్ కుమార్, డీఈ టి. ఆర్.ఇ దేవ్ కుమార్, ఏడీఈ సాగర్ రెడ్డి, ఏఈ శివప్రసాద్, ఏఈకన్స్ట్రక్షన్- బాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి, జిల్లా నాయకులు ఏ రెడ్ల రఘుపతి రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ గట్టుపల్లి నర్సిరెడ్డి పాల్గొన్నారు.



పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

- ఎమ్మెల్యే బాలునాయక్

నవతెలంగాణ -దేవరకొండ



పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలని ఎమ్మెల్యే నేనా వత్ బాలు నాయక్ అన్నారు. మంగళవారం దేవరకొండమండల వద్యా తండా గ్రామ పంచాయతీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే ఆరోగ్యంగా ఉంటారని ఎమ్మెల్యే అన్నారు..పర్యావరణ పరిరక్షణ కోసం పట్టణాల్లో , గ్రామాలలో పరిశుభ్రంగా ఉండాలనే ఉద్దేశంతో వినూత్నమైన కార్యక్రమాన్ని చేపట్టామాని తెలిపారు. అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది,గ్రామ మరియు పట్టణ ప్రజలందరూ భాగ్యస్వాములై విజయవంతం చేయాలని కోరారు.అనంతరం ఆయా ప్రాంతాలలో మొక్కలు నాటుతూ సంరక్షించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, మాజీ ఎంపీపీ జాని యాదవ్, ఆర్డీఓ శ్రీరాములు , కొర్ర రాంసింగ్ నాయక్, కిన్నెర హరికృష్ణ,మాజీ సర్పంచ్ సరోజ జగన్ నాయక్, పంచాయతీ సెక్రటరీ నమ్రత,ఎంపీటీసీ జీవన్ రెడ్డి,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

'మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి'

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని టూటౌన్ సీఐ నాగార్జున అన్నారు. మిషన్ పరివర్తన కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లా పరిషత్ బక్కలవాడ పాఠశాల విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు, సైబర్ నేరాలు, షీటీం, డయల్100 ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడు అలవాట్ల వల్ల బంగారు భవిష్యత్తు అంధకారమవుతుందన్నారు. మాదకద్రవ్యాలు సేవించడం వల్ల కలిగే అనర్థాలను వివరించారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సోహం అకాడమీ రోబోటిక్స్ ఇన్ అకాడెమిక్స్ శిక్షణ

నవతెలంగాణ- నార్కట్ పల్లి



విద్యా రంగంలో నూతనోదయాన్ని చూపించే లక్ష్యంతో సోహం అకాడమీ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ ఆధ్వర్యంలో రోబోటిక్స్ ఇన్ అకాడెమిక్స్ (ఆర్ ఐ ఏ) పేరిట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 150 మంది విద్యార్థులకు మంగళవారం రోబోటిక్స్ పై అవగాహన కల్పించారు.రోబోటిక్స్ సంస్థ ప్రతినిధులు కోమరగిరి సహదేవ్ ప్రోగ్రాం వ్యవస్థాపకులు డైరెక్టర్ మాట్లాడుతూ రోబోటిక్స్ అనే ఉత్తేజకరమైన ప్రపంచానికి విద్యార్థులను పరిచయం చేయడం, వారి సమస్య పరిష్కార నైపుణ్యాలను సృజనాత్మకమైనా ఆలోచన నైపుణ్యాలను పెంపొందించడానికి ఈ కార్యక్రమం రూపొందించబడిందన్నారు. మూడు విద్యా సంవత్సరాల నుండి తెలంగాణ మొత్తంలో 14 జిల్లాలో 244 పాఠశాలలో 41,525 మంది విద్యార్థులకు రోబోటిక్స్ పై అవగాహన కల్పించామన్నారు.ఈ కార్యక్రమంలో రోబోటిక్స్ కోఆర్డినేటర్ ,ఇంజనీర్స్, క్లబ్ కోఆర్డినేటర్స్, ఇన్నోవేషన్ కోచ్స్ పాల్గొన్నారు.

జయశంకర్ సేవలు మరువలేనివి



- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జయశంకర్ జయంతి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన 44 మందికి చెక్కులను మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ మంగళవారం తన కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు మెరుగైన వైద్య సేవలు పొందినందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందన్నారు తాను ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో వందలాది మందికి ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు.

జయశంకర్ సేవలు మరువలేనిది....మాజీ ఎమ్మెల్యే

తెలంగాణ కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన సేవలు మరువలేనిదని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అన్నారు మంగళవారం తన కార్యాలయంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సిద్ధించిన వరకు అలుపు ఎరగకుండా పోరాటం చేస్తారన్నారు. తెలంగాణ ఆవశ్యకతను విద్యార్థులు నిరుద్యోగులు ప్రజలకు గురించి చైతన్య పరిచారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయ సింహారెడ్డి, నాయకులు చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎడవల్లి శ్రీనివాస్ రెడ్డి, అన్న భీమోజు నాగార్జున చారి, హాతిరాం నాయక్ బాలాజీ నాయక్, దుర్గంపూడి నారాయణరెడ్డి, సైదులు యాదవ్, బిక్షం, ఎండి మోసిన్ అలీ, ఎండి ఇలియాజ్, రవీందర్ నాయక్, పెండ్యా పద్మ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

జిల్లా పీఓడీటీటీ- కృష్ణకుమారి

నవతెలంగాణ -పెద్దవూర

వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా పీఓడీటీటీ కృష్ణకుమారి అన్నారు. మంగళవారం మండల కేంద్రం లోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రొఫెసర్ జయ శంకర్ జయంతి వేడుకలు నిర్వహించి,సీజనల్ వ్యాదులపై సూపర్ వైజర్లు, ఏఎన్ఎం,ఆశావర్కర్లకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వ్యక్తిగత పరిశుభ్రతతోనే వ్యాధులను నివారించవచ్చు అన్నారు. హాస్పిటల్ కు, సబ్ సెంటర్ల కు వచ్చిన గర్భిణీ, బాలింతలకు తగిన సలహాలు, సూచనలు ఇస్తూ వారికీ చోదోడుగ ఉండాలని తెలిపారు.నార్మల్ డెలివరీలు ప్రభుత్వ ఆసుపత్రి లో చేయించిన వారికి ప్రోత్సాహక బహుమతులు ఇస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి నగేష్, సూపర్ వైజర్ సువర్ణకుమారి,ఏ ఎన్ ఎన్ లు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

క్రీడా ప్రాంగణంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే



నవతెలంగాణ- కట్టంగూర్

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని క్రీడా ప్రాంగణంలో స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం రైతు వేదిక వద్ద ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కోటేశ్వరరావు, ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ రావు, మాజీ జెడ్పిటిసిలు మాద యాదగిరి, సుంకరబోయిన నర్సింహ్మా, మాజీ ఎంపీపీలు కొండ లింగస్వామి, జెల్లా ముత్తిలింగయ్య, రెడ్డిపల్లి సాగర్, ఏపీఎం సైదులు, ఏపీవో రామ్మోహన్, సూపరింటెండెంట్ చలపతి, పంచాయతీ కార్యదర్శి అశోక్, అంగన్వాడి టీచర్లు , ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఇన్‌స్పెక్టర్ రామ్ రెడ్డిని ఉద్యోగం నుంచి తొలగించాలి

నవతెలంగాణ -మునుగోడు



దళిత మహిళ సునీత పైథర్డ్ డిగ్రీ ప్రయోగించిన డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ రామ్ రెడ్డితో పాటు నలుగురు పోలీస్ సిబ్బందిని ఉద్యోగ సర్వీస్ నుంచి తొలగించాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బొట్టు శివకుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ షాద్ నగర్ లోని అంబేద్కర్ కాలనీకి చెందిన దళిత మహిళ సునీత ను గత నెల 24వ తేదీన దొంగతనం చేసిందని నెపంతో నాగేందర్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అర్ధరాత్రి పోలీస్ స్టేషన్ కి తీసుకువెళ్లి చిత్రహింసలకు గురిచేసి థర్డ్ డిగ్రీ ప్రయోగించిన డిటెక్టివ్ ఎస్సై రామ్ రెడ్డి ని , అతనితో పాటు నలుగురు కానిస్టేబుళ్లను ఉద్యోగ సర్వీస్ నుంచి తొలగించి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చెయ్యాలని అన్నారు . సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొల్లు రవీందర్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు ఒంటెపాక అయోధ్య, కెవిపిఎస్ మండల నాయకులు పరశురాములు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



నడిగూడెంలో రేషన్ బియ్యం ఇవ్వాలని వినతి

నవతెలంగాణ- నకిరేకల్

మండలంలోని నడిగూడెం గ్రామపంచాయతీలోనే రేషన్ బియ్యం ఇప్పించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆ గ్రామానికి చెందిన రాచకొండ రాజేందర్ ఆధ్వర్యంలో నడిగూడెం గ్రామ ప్రజలు మంగళవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒగోడు పరిధిలో ఉన్న నడిగూడెంను గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేసినా కూడా నేటికీ రేషన్ కోసం ఒగోడు గ్రామానికి వెళ్లాల్సి వస్తుందన్నారు. దీంతో గ్రామానికి చెందిన వికలాంగులు, వృద్ధులు, మహిళలు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. గ్రామంలోనే రేషన్ బియ్యం ఇప్పించే విధంగా చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. ఎమ్మెల్యే వీరేశం స్థానిక తహసిల్దార్ జమీరుద్దీన్ తో ఫోన్ లో మాట్లాడి నడిగూడెం లో రేషన్ బియ్యం ఇచ్చే విధంగా చూడాలని ఆదేశించారు. వినతి పత్రం అందజేసిన వారిలో మాద ఎల్లేష్, మాద సైదులు, అనంతుల నాగార్జున, స్థానికులు ఉన్నారు.

నేతన్న భీమాకు దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

నేతన్న బీమా పథకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు చేనేత, జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్. ద్వారక్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చేనేత, మర మగ్గాలు అనుబంధ కార్మికులు ఈనెల 9వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. 18 నుంచి 59 ఏళ్ల మధ్య వయసున్న చేనేత కార్మికులు పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి అర్హులన్నారు. ఈ పథకంలో నమోదైన కార్మికులు ఏదైనా కారణాంతో మరణిస్తే బీమా కింద బాధిత కుటుంబానికి రూ. 5 లక్షలు వస్తాయన్నారు. దరఖాస్తులు సహాయ సంచాలకులు చేనేత మరియు జౌళి శాఖ నల్లగొండ కార్యాలయంలో అందజేయాలని కోరారు.

రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులుగా హన్మాండ్ల కేశవులు, తిప్పర్తి విజేందర్ రెడ్డి

నవతెలంగాణ- డిండి



సీపీఐ డిండి మండల నిర్మాణ కౌన్సిల్ సమావేశం స్థానిక ఈజె. గార్డెన్స్ లో సోమవారం రాత్రి జరిగింది. ఈ సమావేశంలో రైతు సంఘంమండల అధ్యక్ష, కార్యదర్శులుగా హనుమండ్ల కేశవులు, తిప్పర్తి విజేందర్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి, జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు తూం బుచ్చిరెడ్డి, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు యం.డి. మైనొద్దీన్, సిపిఐ మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి, తదితరులు పాల్గొన్నారు.

పోస్ట్ ఆఫీస్ సేవలపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ - నాంపల్లి

సమాజ అభివృద్ధికి తపాలా శాఖ పోస్ట్ ఆఫీస్‌లో అందుతున్న సేవలు, సామాజిక అభివృద్ధి గురించి మంగళవారం మండలంలోని పసునూరు పోస్ట్ ఆఫీస్ లో ప్రజలకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. అందులో గ్రామీణ ప్రాంత ప్రజలకు అవసరమైన పొదుపు, గ్రామీణ తపాలా జీవిత, ప్రమాదబీమా, ఆధార్ సర్వీసెస్, కామన్ సర్వీస్ సెంటర్ సేవల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ మంజుల, జిల్లా పరిషత్ పాఠశాల హెడ్ మాస్టర్ మల్లికార్జున్ రావు, ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ రాజ్య లక్ష్మి, మాజీ సర్పంచ్ పోగుల దివ్యగోవర్ధన్ రెడ్డి, దేవరకొండ పోస్టల్ అధికారి శ్రీనివాస్ , స్థానిక పోస్ట్ మాస్టర్ మోహన్ ,పాల్గొన్నారు.

12 క్వింటాళ్ల రేషన్‌బియ్యం పట్టివేత

నవతెలంగాణ - చండూరు



రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తుండగా మండలంలోని గుండ్రపల్లి గ్రామ శివారులో పోలీసులు మంగళవారం పట్టుకున్నారు. ఎస్సై వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం.. అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తన టాటా మేగా ఎక్సెల్ వాహనంలో 12 క్వింటాళ్ల బియ్యం తరలిస్తున్నాడు. సమాచారం మేరకు పుట్టుకున్నట్లు ఆయన తెలిపారు. రేషన్ బియ్యం ఎవరైనా అక్రమంగా తరలించినట్లయితే వారికి కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

రామన్న గూడెం తండాలో తల్లి పాల వారోత్సవాలు

నవతెలంగాణ -పెద్దవూర

మండలం లోని రామన్న గూడెం తండా లో తల్లి పాల వారోత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అనుముల ప్రాజెక్టు అంగన్వాడీసూపర్ వైజర్ గౌసియా బేగం హాజరై తల్లి పాల వారోత్సవాలపై అంగన్వాడీ టీచర్ల కు, అవగాహన కల్పించారు ఈసందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి మాట్లాడారు.బిడ్డ శారీరక, మానసిక వికాసానికి తల్లిపాలు దోహదపడతాయని అన్నారు. ప్రసవం జరిగిన జరిగిన అరగంట వ్యవధిలోనే బిడ్డకు తల్లిపాలు పట్టించాలన్నారు. ముర్రుపాలు బిడ్డ వ్యాధినిరోధక శక్తి పెరుగుదలకు దోహదపడుతుందని ఆమె తెలిపారు. ఆరునెలల వరకు తల్లిపాలనే ఆహారంగా ఇస్తే బిడ్డ ఆరోగ్యంగా ఎదుగుతుందని ఆమె వివరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ శారద ఆశావర్కర్, ఏఎన్ఎం,ఆయా,గర్భినులు, బాలింతలు పాల్గొన్నారు.

పడకేసిన పారిశుధ్యం

- డ్రైయినేజీ వ్యవస్థ సరిగాలేక చెరువులను తలపిస్తున్న కాలనీలు
- విజృంభిస్తున్న అంటువ్యాధులు

నవతెలంగాణ-నాగారం

అసలే వర్షాకాలం, అందులోనూ అధికారుల నిర్లక్ష్యంతో మండలంలో పారిశుధ్యం పడకేసింది. వానాకాలం కావడంతో అడపాదడపా వర్షాలు కురుస్తున్నాయి. సర్పంచుల పదవీకాలం ముగిసి నేటికి ఆరు నెలలకుపైగా గడిచినా రేవంత్ ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలు నిర్వహించకపోవడంతో గ్రామాల్లో సమస్యలు తిష్ట వేసి ఉన్నాయి. మరీ ముఖ్యంగా గ్రామాల్లో గత ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు కమీషన్లకు కక్కుర్తి పడి సిసి రోడ్ల నిర్మాణానికి కాంట్రాక్టులకు అప్పజెప్పడంతో వారు ధన



లాభార్జనే ఉద్దేశంగా నాసిరకంగా నామమాత్రంగా సరైన లెవలింగ్ చేయకుండా రోడ్ల నిర్మాణం చేపట్టడంతో గుంతలలో వర్షపు నీరు చేరి చెత్త చెదారం పేరుకుపోయి దోమలు విజృంభిస్తున్నాయి. వీటి వలన మండలంలోని ప్రజలు అంటువ్యాధులు జ్వరాల బారిన పడుతున్నారు. ఇంత జరుగుతున్నా.. ప్రత్యేక అధికారులు పరిపాలన విషయంలో నిర్లక్ష్యం వహించడం వలన ప్రజలకు తిప్పలు తప్పడం లేదు. అందుకు ఉదాహరణంగా గ్రామాల్లో దోమల నివారణకు మందు స్ప్రే చేయకపోవడమే వెంటనే గ్రామాల్లో దోమల మందు స్ప్రే చేయడం వీధుల వెంబడి బ్లీచింగ్ పౌడర్ చల్లడం లాంటి పనులను ప్రారంభించాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

ఎంపీఓ మారయ్య వివరణ: నేను డ్యూటీలో జాయిన్ అయి రెండు రోజులు మాత్రమే అవుతుంది. సమస్యలపై నా దగ్గర సరైన సమాచారం లేదు. అయినా వెంటనే రెండు మూడు రోజుల్లో దోమల నివారణకు చర్యలు చేపడతాం.

ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు

నవతెలంగాణ -కొండమల్లేపల్లి

తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త అయినటువంటి ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను మంగళవారం మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి తన కార్యాలయం నందు ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ ఎంతో కృషి చేశారని ఆయన సేవలు మరువలేనివని అన్నారు. అదేవిధంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, నాగేశ్వరరావు తోటి ఉపాధ్యాయులు ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటాని పూలమాలవేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఊటుకూరి వేమన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు బొడ్డుపల్లి సైదులు, ఇస్లావత్ శంకర్ నాయక్, జగన్ నాయక్, రాజు నాయక్, భాస్కర్, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, కొడిదాల వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : జీవితం మొత్తం తెలంగాణకే అంకితం చేసిన మహనీయుడు తెలంగాణ జాతిపిత గా ,తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ 90వ జయంతిని చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి లో మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి


కొండమల్లేపల్లి

ఘనంగా నివాళులర్పించారు. నేటి తరం యువతీ యువకులు జయశంకర్ ను ఆదర్శంగా తీసుకొని ఆయన బాటలో పయనించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ సత్యనారాయణ,మాజీ సర్పంచులు మర్రి జలంధర్ రెడ్డి, కందిమళ్ళ శిశుపాల్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ, గ్రామపంచాయతీ కార్యదర్శి కంచర్ల గౌతంరెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నీలకంఠం లింగస్వామి, వివిధ పార్టీల నాయకులు గంట్ల రవీందర్ రెడ్డి, ఆవుల జానయ్య, ఏర్పుల సైదులు, బండారి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

క్రీడా దుస్తులు పంపిణీ

నవతెలంగాణ -పెద్దవూర

శాంతి రెడ్డి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో
నవనామి కన్స్ట్రక్షన్స్ వారి సహకారం తో

మండలం లోని వెల్మగూడెం, జెడ్పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాల లో కబడ్డీ క్రీడాకారులకు క్రీడాదుస్తులు అందజేశారు.ఈ కార్యక్రమంలో శాంతి రెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మెన్ చందా సుధాకర్ రెడ్డి, ఐఆర్ఐ రిటైర్డ్ అసిస్టెంట్ కమిషనర్ అంతర్జాతీయ వాలీబాల్ క్రీడాకారులు శాంతి రెడ్డి ఫౌండేషన్ సభ్యులు బాల వెంకటేశ్వర్లు,పాఠశాలగెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, సీనియర్ ఉపాధ్యాయులు వసంత కుమార్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు హిమవంత రెడ్డి, రామకృష్ణారెడ్డి, రామాంజి రెడ్డి, సమత, శకుంతల, వాయ్యామ ఉపాధ్యాయుడు లెనిన్ బాబు,పాఠశాల చైర్మెన్‌లక్ష్మి సురేందర్ ,విద్యార్థులు పాల్గొన్నారు.

లారీ ఓనర్స్ సమస్యలను పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ- చిట్యాల

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చిట్యాల లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ను మంగళవారం నకిరేకల్ లోని క్యాంప్ కార్యాలయంలోమర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లారీల లోడ్ సమస్యల గురించి ఎమ్మెల్యేకు వివరించారు. ఎమ్మెల్యే స్పందిస్తూ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో మున్సిపల చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి , కౌన్సిలర్ బెల్లి సత్తయ్య, ఏర్పుల పరమేష్ ,లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జిగిని బిక్షం రెడ్డి, గౌరవ అధ్యక్షులు జమాండ్ల శ్రీనివాస్ రెడ్డి, సెక్రెటరీ బొడ్డుపల్లి లింగయ్య. ఉపాధ్యక్షులు పంతంగి శ్రీనివాస్, మైల రాములు, గడ్డం సత్తిరెడ్డి, బొమ్మగాని శంకర్ , రావుల మల్లారెడ్డి, లారీ ఓనర్స్ పాల్గొన్నారు.



ప్లాంటేషన్ పనులను పరిశీలించిన ఎంపీడీఓ ఉమాదేవి

నవతెలంగాణ -పెద్దవూర

స్వచ్ఛదనం పచ్చ తనం లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛతనం పచ్చతనం కార్యక్రమంలో భాగంగా రెండవరోజు మండలం లోని గర్నేకుంట, నీమా నాయక్ తండ,పాల్తితండా, పొట్టివాని తండా, కుంకుడు చెట్టుతండా మరియు ఇతర గ్రామాలలో వాటర్ ట్యాంకులు శుభ్రం చేశారు.వాటితో పాటుగాకుంకుడుచెట్టు తండా చలకుర్తి గ్రామాలలో ప్లాంటేషన్ పనులను ఎంపీడీఓ మానె ఉమాదేవి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ నాయకుడిని పరామర్శించిన దైద రవీందర్

నవతెలంగాణ -చిట్యాల

చిట్యాల మండలం తాళ్లవెల్లంల గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పానుగుండ్ల బిక్షం గౌడ్ ఇటీవల అనారోగ్యంకు గురి అవ్వడంతో మంగళవారం ఆయన ఇంటి దగ్గరికి వెళ్ళి పరామర్శించి ఆర్థిక సాయం చేసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవీందర్ ఆయన వెంట మాజీ సర్పంచ్ పానుగుండ్ల అంజయ్య , సీనియర్ కాంగ్రెస్ నాయకులు చంద్రమౌళి, తానేరు బిక్షం, పాలకూరి అంజయ్య, ఏర్పుల వినోద్, నకిరేకంటి రాజు, సంకోజ్ సాయి చరణ్ తేజ్ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం అందజేత

నవతెలంగాణ-శాలిగౌరారం



శాలిగౌరారంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గర్భిణులకు క్లబ్ అధ్యక్షులు డెంకల సత్యనారాయణ-వెంకటమ్మ దంపతులు మంగళవారం పౌష్టికాహారం అందజేశారు. వైద్య సిబ్బందికి పండ్లు, స్వీట్స్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా మండల వైద్యధికారిని సూర్య శిల్ప మాట్లాడుతూ గర్భిణీలు పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలన్నారు. క్లబ్ అధ్యక్షులు డెంకల సత్యనారాయణ మాట్లాడుతూ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ మహిళకు పౌష్టికహర భోజనం అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో క్లబ్ చార్టర్ ప్రసిడెంట్ బుడిగె శ్రీనివాసులు, ఆసుపత్రి సూపర్ వైజర్లు దయామని, మరియా,ఐసీడీస్ సూపర్ వైజర్ భవాని, పిహెచ్ఎన్ రాములమ్మ, వైద్య సిబ్బంది మోలుగూరి భాస్కర్, సైదులు, వెంకట నారాయణ, క్లబ్ కోశాధికారి వడ్లకొండ బిక్షం గౌడ్, తదితరులు పాల్గన్నారు.

నేడు దేవాలయ హుండీ లెక్కింపు

నవతెలంగాణ- చిట్యాల

చిట్యాల పురపాలిక కేంద్రంలోని కనకదుర్గ అమ్మవారి దేవాలయం లో గల హుండీల లెక్కింపు ఈనెల 7వ తేదీ బుధవారం రోజున ఉదయం 9:30కు జరగనుంది. దేవాలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు, పాలకమండలి సభ్యులు, భక్తుల సమక్షంలో, దేవాదాయ శాఖ పరిశీలకురాలి పర్యవేక్షణలో హుండీ లెక్కింపు జరపనున్నట్లు ఆలయ అధికారి అంబటి నాగిరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ హుండీ లెక్కింపుకు రెవెన్యూ, పోలీసు, మున్సిపల్ అధికారులు హాజరుకానున్నట్లు తెలిపారు.

అమ్మనబోలులో తల్లిపాల వారోత్సవాలు

నవతెలంగాణ -నార్కట్ పల్లి

మండల పరిధిలోని అమ్మనబోలు గ్రామంలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం తల్లులకు , బాలింతలకు, గర్భిణీలకు, తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ విజయలక్ష్మి రేణుక జయమ్మ బి. విజయలక్ష్మి, ఎం సునంద పాల్గొన్నారు.

ప్రజాసేవా సమితి అధ్యక్షుడు మాటూరి శ్రీనివాస్‌గౌడ్‌జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-రాజపేట



రాజాపేట మండలం చల్లూరు ప్రజాసేవ సమితి అధ్యక్షులు మాటూరి శ్రీనివాస్‌గౌడ్ జన్మదిన వేడుకలు ఘట్కేసర్ ఏదులబాదు వద్ద సోమవారం కట్ట మైసమ్మ అమ్మవారి దగ్గర ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సేవాసమితి సభ్యులందరూ పాల్గొని అత్యంత ఆత్మీయుల మధ్యన ఘనంగా ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సేవా సమితి అధ్యక్షులు మాట్లాడుతూ సేవా సమితి కార్యక్రమాలు మున్ముందు మరింత విస్తరించడానికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులందరూ పాల్గొనీ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రాజపేట మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్ ,మాటూరి శ్రీనివాస్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవలో మరింత ముందుకెళ్లాలని ఆశించారు.



చండూరు ఎస్సైగా వెంకన్న

నవతెలంగాణ- చండూరు

చండూరు ఎస్సైగా వెంకన్న మంగళవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈయన సూర్యాపేట సి సి యస్ నుండి ఇక్కడికి వచ్చారు. ఇక్కడ ఎస్సైగా పనిచేసిన సురేష్ నల్గొండ 1 టౌన్ కు బదిలీ పై వెళ్లారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పైరవీలకు తావివ్వకుండా నేరుగా వచ్చి ఫిర్యాదులు చేయవచ్చు అన్నారు. మండల అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానన్నారు.

రేషన్ కార్డులు రాక సంక్షేమానికి ప్రజలు దూరం

నవతెలంగాణ-రామన్నపేట

15ఏండ్లుగా అర్హులైన పేద ప్రజలకు పాలకులు రేషన్‌కార్డులు రాకపోవడం మూలంగా ప్రభుత్వం అందించే అనేక సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గడ్డం సదానందం అన్నారు.ఆ పార్టీ నాయకులు జక్కుల యాదగిరి ఆధ్వర్యంలో మంగళవారం మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ లాల్ బహదూర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డు లేకపోవడం వల్ల కాంగ్రెసు పాలనలో ఆరోగ్యశ్రీ వైద్యానికి, పంట రుణమాఫికి, ఉచిత కరెంట్ లాంటి సంక్షేమ పథకాల ప్రయోజనం పొందని స్థితి నెలకొందన్నారు.ఈ కార్యక్రమంలో అనంతోజు నర్సింహాచారి, నాంపల్లి శ్రీను,దూదిమెట్ల అశోక్, పావురాల నీలమ్మ నర్సింహ పాల్గొన్నారు.

విద్యా బలోపేతానికి ప్రజలు సహకరించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌను

విద్యాబలోపేతానికి ప్రజలు, అధ్యాపకులు సహకరించాలని ఆలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం టీఎస్ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో ఆలేరు జూనియర్ కళాశాల నూతన ప్రిన్సిపాల్ వెంకటేశ్వరగౌడ్‌ను శాలువా, పూలమాలలతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి భోగ సంతోష్‌కుమార్, శ్రీకాంత్,శంకర్, సాయికుమార్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

నియంత పాలనపై ప్రజల్లో చైతన్యం :ఎమ్మెల్యే

•ప్రజా యుద్ధ నౌక గద్దర్ కు నివాళులు

నవతెలంగాణ -మిర్యాలగూడ



నియంత పాలన ప ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చిన గొప్ప నాయకుడు ప్రజా యుద్ధ నౌక గద్దర్ అని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు మంగళవారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో గద్దర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాటలను తూటాలుగా వదిలి ప్రజలను చైతన్య పరుచుతూ నియంతల పాలనపై పోరాటం చేసిన గొప్ప నాయకులు గద్దర్ అన్నారు..తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయ్యాక కూడా నియంత పాలనలో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని గ్రహించి వారిని గద్దె దించేందుకు తన గళం విప్పి పోరాడారన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు కు ఆయన కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొమ్మ శ్రీనివాస్, బెజ్జం సాయి, నూకల వేణుగోపాల్ రెడ్డి, దేశిడి శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆలేరుటౌన్ : పాటనే తూటాగా మార్చి అట్టడుగు వర్గాల ప్రజల హక్కుల సాధన కొరకు మేలుకొలిపిన ప్రజల పక్షపాతి యుద్ధనౌక గద్దర్ అని ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల భిక్షపతి, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్దన్ అన్నారు. ఆలేరు మండల కేంద్రంలో మంగళవారం విప్లవ, వామపక్ష, ప్రజ సంఘాలు ఆధ్వర్యంలో గద్దర్ ప్రథమ వర్ధంతి నిర్వహించారు.చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తుంగ కుమార్, ప్రజా నాట్య మండలి జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్క వెంకటేష్, రైతు సంఘం జిల్లా నాయకులు మొరిగాడి చంద్రశేఖర్ మాట్లాడారు. గద్దర్ వర్ధంతి, జయంతిలను ప్రభుత్వమే అధికారికంగా జరపాలని, హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై విగ్రహాన్ని ప్రతిష్టించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లేపు అడవయ్య, కళాకారులు, ప్రజాసంఘాల నాయకులు బైరపాక స్వామి, ఇక్కిరిశ్రీనివాస్, ఇక్కిరి బిరయ్య, నిరటిఅయోధ్య, ఆలేటి వెంకటేష్, వట్టేపు వెంకటేష్, నీలేయ్య, యాదగిరి, జూకంటిపౌల్, ముట్టెం రాంచంద్రం, డ్యాన్సర్ వేణు, గిరిరాజు, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణ సేవా సంఘం అభివృద్ధికి సహకరించాలని వినతి

నవ తెలంగాణ- మిర్యాలగూడ రూరల్



మిర్యాలగూడ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అభివృద్ధికి సహకరించాలని మిర్యాలగూడ పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆలగడప గిరిధర్ పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు రాయించు నరసింహ ఆధ్వర్యంలో మంగళవారం మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి ఆలగడప గిరిధర్ నాయి మాట్లాడుతూ మిర్యాలగూడ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అభివృద్ధికి తమ వంతు సహాయ,సహకారాలు అందించాలని, సంఘం భవనం నిర్మాణానికి ఎంపీ, ఎమ్మెల్యే నిధుల నుండి కొంత బడ్జెట్ కేటాయించిసంఘం అభివృద్ధికి తోడ్పడాలన్నారు. పట్టణ అధ్యక్షుడు నరసింహ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలలో నాయి బ్రాహ్మణ లకు మొదటి అవకాశం ఇవ్వాలని,కుల వృత్తినే నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న కుటుంబాలకు ప్రభుత్వం నుండి ఇల్లులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎలగపల్లి కృష్ణమూర్తి, పట్టణ గౌరవ అధ్యక్షులు జంపాల సత్యనారాయణ, కార్యదర్శి సైదులు, కోశాదికారి వెంకన్న, పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మానవత్వం చాటుకున్న బాల్య స్నేహితులు

నవతెలంగాణ-అడ్డగూడూరు

మండల కేంద్రానికి చెందిన రాజోజు నరేంద్రాచారి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న తన పదో తరగతి (2009-10) బ్యాచ్ విద్యార్థులు నరేంద్ర చారి కుటుంబాన్ని పరామర్శించి, రూ.27 వేల ఆర్థికసాయాన్ని మృతుడి తల్లికి అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా అతని స్నేహితులు మాట్లాడుతూ చిన్న వయస్సులో మిత్రుడ్ని కోల్పోవడం చాలా బాధాకరమన్నారు.అడ్డగూడూరు జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి వరకు చదివిన నరేంద్రాచారి అందరితో కలుపుగోలుగా ఉండేవాడని గుర్తు చేసుకున్నారు.స్నేహితుని కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తోట నగేష్, పయ్యావుల రమేష్, మారిశెట్టి మల్లేష్, లక్ష్మణాచారి, బాలెంల నరేందర్, శంకర్, గూడెపునరేష్, మందనవీన్, బడేటి సతీష్, పూజారి యాదగిరి, కంచి మచ్చగిరి, పనుమటి ప్రశాంత్, నాగార్జున తదితరులు ఉన్నారు.

చిట్యాల పాఠశాలలో వైజ్ఞానిక కార్యశాల

నవతెలంగాణ- చిట్యాల



విద్యార్థులలో అధునాతన వైజ్ఞానిక భావనలను విశదీకరిస్తూ మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హైదరాబాదుకు చెందిన సోహన్ అకాడమీ నిర్వహించిన కార్యశాల విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంది శాస్త్రీయ పురోభివృద్ధిలో భాగంగా రోబోటిక్స్ లోని కీలక అంశాలను విద్యార్థులచే విశదీకరిస్తూ స్వయంగా విద్యార్థులే అనుభూతి పొందేల కార్యశాలను నిర్వహించారు . అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే కరుణాకర్ రెడ్డి సంస్థ సీఈవో కొమరగిరి సహదేవ్ కోఆర్డినేటర్ రమ్య ఉపాధ్యాయులు కే శ్రీనివాస్ సిహెచ్ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మండల కార్యదర్శిగా మచ్చ శంకర్‌గౌడ్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలం అనంతారం గ్రామానికి చెందిన మచ్చ శంకర్‌గౌడ్‌ను మండల కార్యదర్శిగా నియమిస్తూ బీజేపీ మండల అధ్యక్షులు చీర్క సురేష్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా శంకర్‌గౌడ్ మంగళవారం మాట్లాడుతూ నా మీద నమ్మకంతో పార్టీ ఇచ్చిన బాధ్యతను తూచ తప్పకుండా పాటిస్తూ పార్టీ బలోపేతం కోసం నా శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు.తన ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్‌కు, మండల అధ్యక్షులు చీర్కి సురేష్‌రెడ్డికి, సీనియర్ నాయకులు వడ్డెబోయిన వెంకటేశంకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నాగు వినోద్‌కుమార్, మాటూరి అనిల్‌గౌడ్, అనంతారం బూత్ అధ్యక్షులు బొబ్బల నరేందర్‌రెడ్డి, కట్కూరి కార్తీక్ పాల్గొన్నారు.